జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 14 | హైదరాబాద్, నవంబరు 09 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## మునుగోడు గెలుపుతో ...
# జోష్‌లో ఉన్న కేసీఆర్
### 100 స్థానాలను టార్గెట్ చేసిన సీఎం కేసీఆర్.. ఏపీపై కూడా గురి..!

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: మునుగోడు ఉపఎన్నిక ముగియడంతో బీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా తీర్చిదిద్దే ప్రయత్నాలను సీఎం కేసీఆర్ షురూ చేసినట్లు తెలుస్తోంది. హోరాహోరీగా జరిగిన మునుగోడు ఉపఎన్నికలో కాషాయ పార్టీని ఓడించిన ఉత్సాహంతో జాతీయ స్థాయికి బీఆర్ఎస్‌ను బలంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిస్తోన్నట్లు సమాచారం. గల్లీలోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా బీజేపీని ఎదుర్కొనేందుకు కేసీఆర్ పావులు కదుపుతోన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతోన్న



గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ నుంచి అభ్యర్థులను బరిలోకి దింపే ఆలోచన గులాబీ బాస్ చేస్తోన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొంతమంది నేతలతో కూడిన టీఆర్ఎస్ బృందాన్ని గుజరాత్‌కు కేసీఆర్ పంపించినట్లు వార్తలొస్తున్నాయి. దీంతో పాటు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 100 లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను పోటీలోకి దింపేందుకు ఇప్పటినుంచే కసరత్తులు చేస్తోన్నారట. ఇందుకు గాను తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలను కేసీఆర్ ఎంచుకున్నట్లు చెబుతున్నారు. మొత్తం 543 స్థానాల్లో పోటీ చేయడమంటే కష్టమైతరమైన పని. ఆర్థిక వనరులకు చాలా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే పెద్ద నియోజకవర్గాలు, బలమైన నేతలు ఉన్న స్థానాల్లో కాకుండా ఖర్చు తక్కువయ్యే చిన్న పార్లమెంట్ స్థానాలను బీఆర్ఎస్ ఎంచుకోనుందని గులాబీ నేతలు చెబుతున్నారు. డిసెంబర్ 7న బీఆర్ఎస్ పేరు అధికారికంగా ఖరారు అయిన తర్వాత ఏయే రాష్ట్రాల్లో బరిలోకి దిగుతామనే విషయంపై కేసీఆర్ క్లారిటీ ఇస్తారని (మిగతా 2లో..)

## ప్రధాని రామగుండం పర్యటన
# అగ్నిగుండమవుతుంది..
### తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల జేఏసీ అల్టిమేటం.



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో ప్రధాని మోదీ టూర్‌పై రగడ నడుస్తోంది. ప్రధాని మోదీ రామగుండం పర్యటనను అడ్డుకుంటామని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల జేఏసీ ప్రకటించింది. తెలంగాణ అభివృద్ధిని కేంద్రం అడ్డుకుంటోందని మండిపడ్డారు, పాతవాటినే మళ్లీ ప్రారంభిస్తూ.. తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారు ఆరోపించారు. యూనివర్సిటీల కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లును.. కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోదీ పర్యటన అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుపై వివాదం చెలరేగుతోన్న విషయం తెలిసిందే. అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడంపై తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల జేఏసీ గతకొన్ని రోజులుగా ఆందోళన చేపడుతోన్న విషయం తెలిసిందే. ఇతర రాష్ట్రాలకు ఒక విధంగా తెలంగాణకు మరో విధంగా కేంద్రం కుట్రలు చేస్తోందని జేఏసీ నాయకులు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో తమ యాక్షన్ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. బిల్లుపై సమాధానం చెప్పకపోతే శనివారం చేపట్టబోయే మోదీ రామగుండం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. విద్యార్థి జేఏసీ చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా తెలంగాణలో రాజకీయ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి. (మిగతా 2లో..)

## టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోనుగోలు కేసు..
# హైకోర్టు కీలక తీర్పు..



, హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: :దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్యేలను కొనుగోలు కేసులో పట్టుబడ్డ నలుగురు నిందితుల దర్యాప్తుపై కోర్టు స్టే ఎత్తేసింది. బీజేపీ పిటిషన్‌ను కోర్టు పెండింగ్‌లో పెట్టింది. పిటిషన్‌పై లోతైన విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. ఈ కేసులో మొయినాబాద్ పోలీసులు దర్యాప్తు చేసుకోవచ్చని కోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

# పర్యాటకుల భూతల స్వర్గం తెలంగాణ :శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ పర్యాటకుల భూతల స్వర్గంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. లండన్‌లో వరల్డ్ ట్రావెల్ మార్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పర్యాటక శాఖ స్టాల్‌ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ ఆఫ్ బ్రిటిష్ ట్రావెల్ ఏజెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇండియా టూరిజం సెక్రటరీ అరవింద్



సింగ్‌తో కలిసి తెలంగాణలో సీఎం కేసీఆర్ పర్యాటకం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, చేస్తున్న కృషిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పర్యాటక రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. పోచంపల్లి గ్రామం ప్రపంచ పర్యాటక గ్రామంగా ఎంపికైందని, ఇందుకోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని స్పష్టం చేశారు. తెలంగాణలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. వివిధ దేశాల పర్యాటకులు తెలంగాణను సందర్శించాలని కోరారు. లండన్ డబ్ల్యూటీఎంలో తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలపై సమగ్ర సమాచారాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణలోని రామప్ప దేవాలయం, గోల్కొండ కోట, చార్మినార్, కుతుబ్ షాహీ టోంబ్స్, ఆసియా ఖండంలో అతిపెద్ద బుద్ధిజం ప్రాజెక్ట్ బుద్ధవనం, యాదాద్రి టెంపుల్, మన్యంకొండ, వేయి స్తంభాల గుడి, సమ్మక్క సారాలమ్మ, కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్, కాళేశ్వరం ప్రాజెక్ట్, చారిత్రక వరంగల్ కోట వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను డబ్ల్యూటీఎం వేదికగా ప్రదర్శిస్తున్నామని తెలిపారు. తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపదతో (మిగతా 2లో..)

## దురహంకార పూరితంగా వ్యవహరిస్తోన్న మోడీ ప్రభుత్వం: చిదంబరం



న్యూఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి: : మోడీ ప్రభుత్వం దురహంకారంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం మండిపడ్డారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం చిదరబరం మంగళవారం అహ్మదాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 134 మంది మృతికి కారణమైన మోర్బీ ఘటనకు బాధ్యత వహిస్తూ ఇప్పటివరకు ఎవరూ రాజీనామా చేయలేదని అన్నారు. బిజెపి దురహంకారమే ఇందుకు కారణమని ధ్వజమెత్తారు. విదేశాల్లో ఇటువంటి ఘటనలు జరిగి వుంటే వెంటనే రాజీనామాలు చేసేవారని అన్నారు. వచ్చే గుజరాత్ ఎన్నికల్లో సులభంగా గెలుస్తామని మోడీ ప్రభుత్వం భావిస్తోందని, అందుకే క్షమాపణలు చెప్పలేదని, ఘటనకు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించలేదని అన్నారు. (మిగతా 2లో..)

## నవంబరు 15న కీలక ప్రకటన చేస్తా: ట్రంప్




వాషింగ్టన్: ప్రజాపాలన ప్రతినిధి:అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తారా? దీనిపై మరికొద్ది రోజుల్లో ఆయన స్పష్టతనిచ్చే అవకాశముంది. వచ్చే వారం తానో కీలక ప్రకటన చేస్తానని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. దీంతో ఎన్నికల్లో పోటీపైనేత ఆయన ప్రకటన ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల ప్రచారం నిమిత్తం ట్రంప్ ఒహైయోలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నవంబరు 15న ఫ్లోరిడాలో నేను చాలా పెద్ద ప్రకటన చేయబోతున్నా" అని తెలిపారు. మూడోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీపై ట్రంప్ ఆసక్తిగా ఉన్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. అయితే దీనిపై ఆయన స్పష్టతనివ్వట్లేదు. తాజాగా కీలక ప్రకటన చేయబోతున్నానని చెప్పడంతో.. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారం ప్రారంభించే అవకాశముందని (మిగతా 2లో..)

# ఓఎంసీ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మికి క్లీన్ చిట్



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి:సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఓబులాపురం మైనింగ్ కంపెనీ కేసులో శ్రీలక్ష్మికి హైకోర్టు క్లీన్ చిట్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం నిర్దోషిగా పరిగణించింది. ఐఏఎస్ అధికారినిపై ఉన్న అభియోగాల్ని ధర్మాసనం కొట్టివేసింది. ఓఎంసీ నుంచి ముడుపులు తీసుకున్నారని శ్రీలక్ష్మి ఆరోపణలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. సీబీఐ కేసు నమోదుతో ఏడాది పాటు ఐఏఎస్ అధికారిణి జైలులో గడపాల్సి వచ్చింది. 2004 – 2009లో శ్రీలక్ష్మి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో ఈ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. మైనింగ్‌కు పాల్పడిన వారికి శ్రీలక్ష్మి సహకరించారనే ఆరోపణలతో పాటు ముడుపులు కూడా తీసుకున్నారంటూ సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా... ఎలాంటి సాక్ష్యాధారాలు లేనందున శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. కాగా...ఈ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు క్లీన్‌చిట్ ఇవ్వడంతో శ్రీలక్ష్మి ఏపీ చీఫ్ సెక్రటరీగా నియమితులు అయ్యేందుకు అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయని చెప్పుకోవచ్చు.

జై భీమ్



రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?
ఆలోచించండి!
➤ 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
➤ 2021 ఇండియా జనాభా 139 కోట్లు
➤ 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%. OC 30%
➤ ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

## పర్యాటకుల భూతల స్వర్గం తెలంగాణ :శ్రీనివాస్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

పాటు బతుకమ్మను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా ఈ వరల్డ్ ట్రావెల్ మార్ట్ లో ప్రచారం చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సమావేశంలో భారతదేశానికే తలమానికమైన కోహినూర్ వజ్రం గురించి సైతం చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ఆఫ్ బ్రిటిష్ ట్రావెల్ ఏజెంట్స్ ప్రతినిధులను తెలంగాణను సందర్శించి రాష్ట్రంలోని పర్యాటక అభివృద్ధిని ప్రత్యక్షంగా వీక్షించాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి అరవింద్ సింగ్, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, పర్యాటకాభివృద్ధి శాఖ ఎండీ మనోహర్, పర్యాట శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేష్, అసోసియేషన్ ఆఫ్ బ్రిటిష్ ట్రావెల్ ఏజెంట్స్ డైరెక్టర్ సుషాన్ ధీర్, ఆబ్టా హెడ్ ఆంజెలా హిల్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ కరాటే కాంపిటీషన్లో చేవెళ్ల విద్యార్థుల ప్రతిభ





చేవెళ్ల, నవంబర్ 08(ప్రజాపాలన):మాస్టర్ జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ కరాటే కాంపిటేషన్ లో చేవెళ్ల కు చెందిన పలువురు కరాటే విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ లో జరిగిన కాటా, కుమితే కరాటే పోటీలో పాల్గొన్న నికేత్ (బ్లాక్ బెల్ట్) రజత పతకం పొందారు. బ్రౌన్ బెల్ట్ హొల్డర్ జాశ్వర్ కాటా, కుమితే, నాంచక్, బోస్టాఫ్ నాలుగు కేటగిరిల్లోనూ స్వర్ణ పతకాలు పొంది సత్తా చాటారు. ప్రీతమ్ (బ్రౌన్ బెల్ట్) కాటా, కుమితే లో రజత పతకాలు సొంతం చేసుకోగా, చరణ్ బంగారు మరియు రజత పతకాలు, కిరణ్ సాయి (బ్లూ బెల్ట్) కాటా, కుమితే రెండింటిలోనూ స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు. అఖిల్ (ఆరెంజ్ బెల్ట్) కాటా కుమితే లో కాంస్య పతకం పొందారు. ఎల్లో బెల్ట్ హొల్డరైన ఎం. ఎస్. రెహాన్ అలీ బంగారు, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మెహ్రీన్ కు కాటా, కుమితే రెండు కేటగిరిల్లోనూ కాంస్య పతకం దక్కింది. ఎం. ఎస్. రెహ్మత్ అలీ కి కాటా విభాగంలో గోల్డ్ మెడల్ మరియు కుమితే లో బ్రౌన్జ్ మెడల్ వచ్చింది. కార్తిక్, అనాజ్, సాయి చరణ్ లకు సిల్వర్, మాధవ్ కు కాంస్య పతకం వరించిందని చేవెళ్ల ఏరియా కరాటే శిక్షకులు మాస్టర్ మహ్మద్ సోహెల్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బెల్లంపల్లి నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు 13 లక్షల 49వేల 5 వందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అందచేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ రాణి-సురేష్ , బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బి, సుదర్శన్, సోమగూడెం సర్పంచ్ ప్రమీల గౌడ్ , కాసిపేట వైస్ ఎంపీపీ విక్రమ్, తెరాస పార్టీ నాయకులు భీమాగౌడ్, మల్లేశ్ , రవితేజ , తిరుపతి , అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

### మండల ఫశు వైద్యాదికారి ఆద్వర్యంలో వైద్య శిబిరం

జన్నారం, నవంబర్ 08, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొత్తపేట్ పుట్టిగుడా పైడిపల్లి గ్రామాలలో మండల పశు వైధ్యాదుకారి డాక్టర్ శ్రీకాంత్ ఆద్వర్యంలో వైద్య సిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు లంపి స్కిన్ (ముద్ద చర్మ)వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం వివిధ గ్రామలలో 550 జివాలకు ఉచితముగా వాక్సిన్ ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో లంపి స్కిన్ వాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్, వైద్య సిబ్బంది, కిషన్, రాహుల్, ఆదిత్య, రెహమాన్, మైత్రి వినోద్, గోపాలమిత్ర రాజన్న, రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 9న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురణ

మంచిర్యాల బ్యూరో, నవంబర్ 8, ప్రజాపాలన : భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యచరణ ప్రకారంగా జిల్లాలో ఈ నెల 9న బూత్ స్థాయిలో డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురణ, చునావ్ పాఠశాల నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ నుండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా మండలాల తహశిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారు, స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డ్రాఫ్ట్ చదివేందుకు చునావ్ పాఠశాల ద్వారా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు అవగాహన ఫోరమ్లు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ద్వారా ఎన్.ఎన్. ఆర్. లో భాగంగా కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 26, 27 తేదీలలో ప్రత్యేక ప్రచార శిబిరాలు నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు గరుడ యాప్ను వినియోగించి నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, ఎ.ఎన్.డి. జాబితాకు సంబంధించిన నివేదికలు తయారు చేసి ఎన్నికల అధికారి స్థాయి నోటీసు బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఓటర్ల వివరాల నమోదులో పారదర్శకంగా, స్పష్టంగా వ్యవహరించాలని, పొరపాట్లు లేకుండా జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల వారిగా 1-8 ఫార్మాట్లను సిద్దం చేయడం జరిగిందని, దివ్యాంగులను గుర్తించాలని, ఆధార్ సేకరణ శాతాన్ని మెరుగు పర్చాలని, ఫారం 6, 7, 8 లను ఎన్నికల అధికారి స్థాయిలో ధృవీకరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## హంతకుడు అజయ్ ని వెంటనే శిక్షించాలి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి 08: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ అంబెద్కర్ చౌరస్తాలో గత నెల 29 తారీకు నాడు అజయ్ అనే అంతకుడు 12 ఏళ్ల బాలుడు రజాకాన్ ను అతి దారుణంగా హత్య చేసినందుకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు రమేష్ బాబు అధ్యక్షత వహించరు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రన్న యు రమేష్ బాబు ఎల్ ఎస్ పి హెచ్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ కవి రచయిత గాయకుడు మాసాని వెంకటయ్య కొడంగల్ పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి జగన్ మోహన్ కళాకారుడు కొత్తూరు బాలు మాట్లాడుతూ పసి బాలుడు రజాకన్ను కిడ్నాప్ చేసి మానవత్వం మరిచిపోయి మానవ మృగంల మారి అతికిరాతకంగా సుత్తితోటి తలపైన కంతలపైన ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపేయడం జరిగింది ఇలాంటి మానవ మృగం సమాజంలో దిరిగే హక్కు లేదని 22 ఏళ్ల అజయ్ ని కఠినాది కఠినంగా శిక్షించాలని ప్రభుత్వంగానీ పోలీస్ డిపార్ట్మెంట్ గాని ఇలాంటి మూరు?లను సమాజంలో ఉ ండనీయకూడదని ఇటువంటి హత్యలు మరొకరికి జరగరాదంటే వెంటనే శిక్షించాలని లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు కే న్ పీ స్ కొత్తూరు లక్ష్మన్న సర్పంచ్ శెకనప్ప ఎన్ ఆశప్ప కే వెంకటయ్య ఏర్పుల మోహన్ జి రాములు మైలారం శ్రీనివాస్ డీ. యేసు కే బాల్ రజ్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయాల మూత



వికారాబాద్ బ్యూరో ఎనిమిది నవంబర్ ప్రజా పాలన : వికారాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయాలు మూతపడ్డాయి. మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా పట్టణంలోని శ్రీ అనంతపద్మనాభ దేవాలయం, మల్లికార్జున దేవాలయం, హనుమాన్ దేవాలయం, వెంకటేశ్వర దేవాలయం రాఘవేంద్ర దేవాలయం ఆలంపల్లి లోని అనంత పద్మనాభ దేవాలయం హనుమాన్ మందిర్ తదితర దేవాలయాలను ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మూసివేశారు. గ్రహణం సందర్భంగా దేవాలయాల్లో పూజలు, భక్తులకు దర్శనాలను రద్దుచేశారు. అర్జిత సేవలను కూడ నిలిపి వేశారు. మంగళవారం రాత్రి దేవాలయాల సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాల అనంతరం దేవాలయాలు తెరవడం జరుగుతుందని ఆయా దేవాలయాల అధికారులు ప్రకటించారు. బుధవారం ఉదయం నుంచి యధావిధిగా దర్శన, అర్జిత, పూజా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.యేడాది చివరి చంద్రగ్రహణం : దృక్ సిద్ధాంత గణితం ఆధారంగా శ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తిక పౌర్ణమి భరణి నక్షత్రంలో (నవంబర్ 8న) రాహుగ్రస్త చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. అంటే మంగళవారం ఈ ఏడాదిలో చివరి చంద్ర గ్రహణం దర్శనమిస్తోంది. ఈ ఏడాది ఏర్పడిన మొత్తం నాలుగు గ్రహణాలు.. కేవలం రెండు వారాల వ్యవధిలోనే కనిపించడం విశేషం. సూర్యగ్రహణం ఏర్పడిన పదిహేను రోజుల గ్యాప్లోనే చంద్రగ్రహణం ఏర్పడడం గమనార్హం. ఇవాళ్టి సంపూర్ణ చంద్రగ్రహణం.. భారత్తోపాటు పలుదేశాల్లో కనిపించనుంది. ఈ ఏడాది చివరగా సంపూర్ణ చంద్రగ్రహణం మధ్యాహ్నం 2.39 నుంచి సాయంత్రం 6.30 కొనసాగనుంది. ఈ చంద్రగ్రహణం ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా, ఉత్తర ఫసిఫిక్, హిందుమహా సముద్ర ప్రాంతాల్లో సంపూర్ణంగా కనిపించనుండగా.. హైదరాబాద్తో పాటు కొన్ని నగరాల్లో అది పాక్షికంగా కనిపిస్తుంది. గ్రహణాన్ని చూడటానికి ప్రత్యేక పరికరాలు అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్లో చంద్ర గ్రహణం సాయంత్రం 5.40కు ప్రారంభమై 7.26 గంటలకు ముగుస్తుంది. గంట 46 నిమిషాల పాటు గ్రహణం ఉంటుందని జి.పి.బిర్లా ఆర్కియలాజికల్ ఆస్ట్రోనామికల్ అండ్ సైంటిఫిక్ రీసెర్చి ఇన్స్టిట్యూట్(జీపీబీఏఏఎస్ఆర్ఐ) ఒక ప్రకటనలో పేర్కొంది. ఇలాంటి సంపూర్ణ చంద్రగ్రహణం మళ్లీ 2025 మార్చి 14న ఏర్పడనుందని ఖగోళ పరిశోధకులు తెలిపారు

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను అడ్డుకుంటాం: కలవేన శంకర్



మంచిర్యాల టౌన్, నవంబర్ 08, ప్రజాపాలన: ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం పర్యటనను అడ్డుకుంటాం అని సోమవారం మంచిర్యాల లో సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ సి పి ఐ జాతీయ సమితి సభ్యులు మాట్లాడుతూనరేంద్ర మోడీ అబద్ధపు ప్రచారం చేస్తూ తెలంగాణలో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ జాతికి అంకితం అని అనటంలో ఆంతర్యం ఏమిటి....? అని ప్రశ్నించారు. ఒక్క వైపుప్రభుత్వ రంగ పరిశ్రమల్నీ వంద శాతం అమ్ముతూ తెలంగాణలో మాత్రం అధికారం కోసం తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి వస్తున్న నరేంద్ర మోడీ పర్యటనను అడ్డుకొని తీరుతాం అని అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర ప్రభుత్వం కర్మాగారాల ద్వారా వ్యాపారం చేయటం మా బాధ్యత కాదు అని ప్రకటించింది. ప్రభుత్వ రంగం లో వందశాతం ప్రైవేటు భాగస్వామ్యం తోనే అభివృద్ధి సాధ్యం అని అంటూనే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ జాతికి అంకితం అనటం తెలంగాణలో అధికారం కోసమే తెలంగాణ ప్రజలను మోసం చేయటానికే నరేంద్ర మోడీ పర్యటన అని అన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెడుతూ బి జె పి ద్వంద విధానాలు అవలంబిస్తూ తెలంగాణలో పాగ వేయడానికి మోడీ ప్రయత్నమే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ జాతికి అంకితం అనే నినాదం ఉందని అని అన్నారు. ప్రజలు మోడీ గో బ్యాక్ నినాదం తో ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్, ఖాలీందర్ అలీఖాన్ మేకల దాసు వీరభద్రయ్య, జాగుల మల్లయ్య, మిట్టపల్లి శ్రీనివాస్,లింగం రవి,జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, మీర్యాల రాజేశ్వర్ రావు,చాడ మహేందర్ రెడ్డి,దేవి పొచన్న,కుంచల శంకరయ్య, దొడ్డి పట్ల రవీందర్, నాయకులు నర్సింగరావు,బియ్యాల రాజేశం, నర్సయ్య, నర్సయ్య లు పాల్గొన్నారు.

## ప్రధాని రామగుండం పర్యటన

# అగ్నిగుండమవుతుంది..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వికాస సమితి సైతం..

ఇదిలా ఉంటే తెలంగాణ వికాస సమితి సైతం ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ.. 'విభజన హామీలు నెరవేర్చకుండా, మాట్లాడిన ప్రతిసారీ.. తల్లిని చంపి బిడ్డను బ్రతికించారు.. అని తెలంగాణను అవమానిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ప్రారంభమై విపరీతమైన దుర్వాసనను వెదజల్లుతోంది. రామగుండం ప్రాంత భూ నిర్వాసుతులకు ఇప్పటికి న్యాయం చెయ్యకుండా.. పరిశ్రమను ప్రైవేటుకు ఇచ్చి చేతులు దులుపుకున్న ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం పర్యటన పారిశ్రామిక ప్రాంత ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కు కట్టబెట్టి సింగరేణిని చంపాలని చూస్తూన్న నరేంద్ర మోదీ పర్యటనను ఈ ప్రాంత వారసులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు.. మోడీ అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక ధోరణిని.. తెలంగాణ వికాస సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కృష్ణ జలాల పంపిణీని ఇప్పటికీ తేల్చకుండా తెలంగాణ అభివృద్దిని అడ్డుకుంటున్న మోదీ.. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వని మోడీ.. మా రైతుల వడ్లు కొనమంటే నూకలు తినండి అని అవమానించిన మోడీ రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' అని ఓ రేంజ్లో ఫైర్ అయ్యారు.

## దురహంకార పూరితంగా వ్యవహరిస్తోన్న మోడీ ప్రభుత్వం: చిదంబరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఓటమి భయం ఉంటేనే ప్రభుత్వాలు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తాయని అన్నారు. మరోవైపు కేంద్ర సంస్థలైన సిబిఐ, ఇడిలను దుర్వినియోగ పరుస్తోందని మండిపడ్డారు. ఆ సంస్థలు బిజెపి బానిసలని, వారు అరెస్ట్ చేస్తున్న వారిలో 95 శాతం మంది ప్రతిపక్ష నేతలేనని అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి చట్టం (యుసిసి) అమలు కోసం కమిటీలు ఏర్పాటు చేస్తున్నామంటూ బిజెపి ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుసిసిని రాష్ట్రాలు అమలు చేయలేవని, పార్లమెంటు ద్వారానే అమలు సాధ్యమవుతుందని చిన్నపిల్లాడికి కూడా తెలుసునని ఎద్దేవా చేశారు.

## జోష్‌లో ఉన్న కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

టీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఖర్చు తక్కువగా ఉండే స్థానాల్లో స్థానికంగా బలంగా ఉన్న నేతలను ఎంపిక చేసి పోటీలోకి దింపే ఆలోచన చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకునే విషయంతో పాటు మిగతా అన్ని విషయాలపై కూడా కేసీఆర్ త్వరలో క్లారిటీ ఇచ్చే అవకాశముందని తెలిపారు. టీఆర్ఎస్ను బీఆర్ఎస్గా మార్చడంపై సీఎం కేసీఆర్ మంగళవారం పబ్లిక్ నోటీస్ జారీ చేశారు. పార్టీ మార్పుపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 30 రోజుల్లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి తెలపాలని పత్రికల్లో యాడ్ ఇచ్చారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత బీఆర్ఎస్ పేరుకు ఈసీ అనుమతి ఇచ్చే అవకాశముంది. మునుగోడు ఉపఎన్నిక ముగిసిన తర్వాతి రోజే కేసీఆర్ పార్టీ మార్పుపై పబ్లిక్ నోటీస్ జారీ చేయడంతో.. జాతీయ రాజకీయాలపై కేసీఆర్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఢిల్లీలో బహిరంగ సభకు కేసీఆర్ ప్లాన్ చేసినట్లు చెబుతున్నారు. ఈసీ నుంచి బీఆర్ఎస్కు అనుమతి వస్తే గుజరాత్ ఎన్నికల్లో కూడా పోటీ చేసే అవకాశముందని అంటున్నారు.

## నవంబరు 15న కీలక ప్రకటన చేస్తా: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అధ్యక్ష ఎన్నికల గురించి ట్రంప్ ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని, మధ్యంతర ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వేచి చూస్తే బాగుంటుందని కొందరు రిపబ్లికన్ నేతలు సూచిస్తున్నారట. కానీ, ట్రంప్ మాత్రం వీలైంతన త్వరగా తన ప్రణాళికతో ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. 2016 రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసి ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2020లో రెండోసారి పోటీ చేయగా.. డెమోక్రటిక్ నేత జో బైడెన్ చేతిలో పరాజయం పాలయ్యారు.

### పబ్లిక్ నోటీస్

"అలయన్స్ ఆఫ్ డెమెక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ" పేరుతో ఒక రాజకీయ పార్టీని నమోదు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. పార్టీ కార్యాలయం ఫ్లాట్ నెం. 106, సాయిశ్రీ టవర్స్, 3-6-429/106, వీధి నెం.4, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029లో ఉన్నది. ఈ పార్టీ రెప్రిజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్, 1951లోని సెక్షన్ 29ఎ క్రింద రాజకీయ పార్టీగా నమోదు కోసం ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీకి దరఖాస్తు దాఖలు చేసింది.

ఈ పార్టీ కార్యాలయ కార్యవర్గ సభ్యుల పేర్లు / చిరునామా ఈ దిగువ విధంగా ఉన్నవి.

1) ప్రెసిడెంట్ / ఛైర్మన్ : **శ్రీ శేషగిరి రావు ఈద**
ఇంటి నెం. 8-1-284/ఒయు/153, ఒయు కాలనీ, బాల చంద్ర ప్రభు నిలయం, హైదరాబాద్-500001, తెలంగాణ.

2) వైస్ ప్రెసిడెంట్ : **శ్రీ బుద్దయ్య అంబోజు**
ఇంటి నెం.99084347611-66, 1వ వార్డు, తుమ్మలపల్లి, పెనుబల్లి, ఖమ్మం

3) ప్రధాన కార్యదర్శి: **శ్రీ ఎం.రఘునాథ్ గౌడ్**
ఇంటి నెం. 3-3-50/1, అమృత ఆర్కేడ్, వెంకటరమణ థియేటర్, స్టేషన్ రోడ్, కాచిగూడ, హైదరాబాద్-500027

4) కోశాధికారి : **శ్రీ నంద కిషోర్ తల్లాడ**
ఇంటి నెం. 1-151, 1వ వార్డు, తుమ్మలపల్లి, ఖమ్మం.

"అలయన్స్ ఆఫ్ డెమెక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ" నమోదుకు ఎవరికైనా అభ్యంతరము ఉంటే వారు వాటి కారణాలతో తమ అభ్యంతరాలను సెక్రటరీ (పొలిటికల్ పార్టీ), ఎలక్షన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా, నిర్వాచన్ సదన్, అశోక్ రోడ్డు, న్యూఢిల్లీ-110001కి ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులు లోగా పంపవచ్చును.



మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

ప్రజాపాలన

సంపాదకీయం


బుధవారం 09, నవంబరు 2022

# జగన్‌ను మోదీ కాపాడతారా?

దేశప్రధానమంత్రి ఒక రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ సందర్భంగా ఆయన వెంట ఉండడం వారి వారి రాజ్యాంగ విహిత విధులు. ఈ విధ్యుక్త ధర్మాలు నిర్వహించడంలో రాజకీయాలకు, న్యాయవ్యవస్థ తీసుకునే నిర్ణయాలకూ ఏ మాత్రం సంబంధం ఉండదు. ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పట్టణంలో జరిపే పర్యటనలో ఐఐఎం భవనం ప్రారంభోత్సవంతో పాటు విశాఖ%--%రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవే, విశాఖపట్టణం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ సహా రూ. 10,575 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మరిచిపోలేని ఘట్టంగా నిలిచిపోనున్నది. ప్రధాని మోదీ ఈ పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొనడంలో ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి మనసులో ఏమున్నప్పటికీ ప్రధానమంత్రి కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం రాజ్యాంగబద్ధమైన ఒక సత్సంప్రదాయం. మోదీ, జగన్మోహన్ రెడ్డి కలుసుకున్నంత మాత్రాన వారిద్దరి మధ్యా ఒక అవ్యాజమైన అనుబంధం ఉన్నదని కానీ, వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీ పనులను భారతీయ జనతా పార్టీ సమర్థిస్తుందని కానీ ఎవరైనా భావిస్తే అది అమాయకత్వమే అవుతుంది. జగన్‌పై ఉన్న కేసుల విషయంలో న్యాయవ్యవస్థ తీసుకునే నిర్ణయాలలో మోదీ జోక్యం చేసుకుంటారని అనుకోవడం ఏ మాత్రం సబబు కాదు. జగన్‌కు ముందు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు హయాంలో అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసే కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం తనంతట తాను ఎన్డీఏ నుంచి వైదొలిగింది. అదే విధంగా తెలంగాణలో మిషన్ భగీరథ ప్రాజెక్టును నరేంద్రమోదీ ప్రారంభించారు. దీనితో నిమిత్తం లేకుండా కేసిఆర్ బిజెపిని, మోదీని తీవ్ర దుర్భాషలాడారు. తాజాగా జరిగిన మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిల మధ్య హొరాహొరీ పోరు జరిగింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌తో బిజెపి దీటుగా తలపడ్డప్పటికీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలుసార్లు ఢిల్లీ వచ్చి ప్రధాని మోదీని కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగిసిన కొద్ది రోజుల తర్వాత ప్రధానమంత్రి పశ్చిమబెంగాల్‌కు వెళ్లి మమతా బెనర్జీతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది కోల్‌కతాలో జీ%--%20 సమావేశాల సందర్భంగా జరిగే కార్యక్రమాలను మమతా బెనర్జీ ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఒడిషాలో కూడా బిజెడి, బిజెపిల మధ్య ఎన్నికల్లో తీవ్ర పోటీ జరిగినప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, ప్రధాని మోదీ ఒక సదవగాహన ప్రకారం పనిచేస్తారు. గత సెప్టెంబర్‌లో మోదీ కేరళ వెళ్లి ముఖ్యమంత్రి పినరాయి విజయన్‌తో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొచ్చి మెట్రో ప్రాజెక్టు రెండవ దశను ఆమోదించినందుకు విజయన్ సభాముఖంగా మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే నరేంద్రమోదీ, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ కలిసి బంస్వారా జిల్లాలోని మంగర్ ధామ్‌లో 1913లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి మరణించిన ఆదివాసీ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అంత మాత్రాన బిజెపికి, కాంగ్రెస్‌తోనూ, వామపక్షాలతోనూ రాజకీయంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వ్యాఖ్యానించేవారి ఇంగితజ్ఞానాన్ని ఎలా అంచనా వేయాలి? ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు కలుసుకోవడం, ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం, ముఖ్యమంత్రుల అభ్యర్థన మేరకు ప్రధానమంత్రులు రాష్ట్రాల పర్యటనకు వెళ్లడం అత్యంత ఆరోగ్యకరమైన పరిణామం. ఇది సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఈ సమాఖ్య స్ఫూర్తికి విలువనిస్తూనే ఉన్నారు. ఒకరిద్దరు ముఖ్యమంత్రులే ఒకోసారి లక్ష్మణ రేఖ దాటి అరాచకంగా ప్రవర్తిస్తుంటారు. మమతా బెనర్జీ ఒకసారి ఈ రేఖ దాటినా తర్వాత తన తప్పు గ్రహించి కేంద్రంతో సత్సంబంధాలు ఏర్పర్చుకోవడంలోనే రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయని గ్రహించి అందుకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. కేసిఆర్ ఈ లక్ష్మణ రేఖను దాటి వెనక్కి రాలేనంత దూరం ప్రయాణించి తనను తాను ఒక విపరీత మనస్తత్వం కల ముఖ్యమంత్రిగా నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటనను అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్‌తో కలిసి ప్రధానమంత్రి హోదాలో ఉన్న మోదీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినంత మాత్రాన న్యాయస్థానాలలో జగన్‌పై కానీ, ఆయన మనుషులపై కాని ఉన్న కేసుల విచారణ ప్రభావితం అయ్యే అవకాశాలు ఎంతమాత్రమూ లేవు. చట్టం తన పని తాను చేసుకుంటుందని ప్రగాఢంగా విశ్వసించే నేత నరేంద్రమోదీ. అవినీతి గురించి మోదీ అభిప్రాయాలు విస్పష్టమైనవి. ఈ దేశంలో అవినీతి, కుటుంబ పాలన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న రెండు అతి పెద్ద సవాళ్లుగా ఆయన ఈ ఏడాది స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో ప్రకటించారు. అవినీతి ఈ దేశానికి చెద పురుగుల్లా పట్టిందని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేందుకు ఆయన అధికారానికి వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభించారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి నిధులు వెళ్లేలా చూసి దళారీలను నిర్మూలించారు. మనీలాండరింగ్ చట్టాన్ని కట్టుదిట్టం చేసి అత్యంత శక్తిమంతులైన సంపన్నుల ఆస్తులను స్వాధీనం చేసుకునేలా చేశారు. 2004 నుంచి 2014 వరకు కేవలం రూ. 5,341 కోట్ల మేరకు ఆస్తులను అటాచ్ చేస్తే 2014%--%22 మధ్య మోదీ హయాంలో దాదాపు రూ. లక్ష కోట్ల మేరకు ఆస్తులను అటాచ్ చేశారు. ఇవాళ టెక్నాలజీని కట్టుదిట్టం చేయడం మూలంగా అక్రమ నిధులు విదేశాలకు మళ్లించడం కానీ, అలవోకగా అక్రమ ఆర్థిక లావాదేవీలు చేయడం కానీ అంత సులభం కాదు. అయినప్పటికీ వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిని నిర్మూలించడానికి మరింత తీవ్రపోరాటం అవసరమని ప్రధానమంత్రి భావిస్తున్నారు. అందుకే ఇటీవల జరిగిన కేంద్ర విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా అవినీతి కార్యకలాపాలను ఏ విధంగాను ఉపేక్షించరాదని, సకాలంలో నిర్ణయాలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అధికారులను హెచ్చరించారు. అవినీతిపరులు ఎంత శక్తిమంతులైనప్పటికీ వారిని రక్షించరాదని, వారికి రాజకీయ, సామాజిక మద్దతు లభించరాదని హెచ్చరించారు. జైలుకు వెళ్లిన అవినీతిపరులను కూడా కీర్తించడం సరైంది కాదని స్పష్టం చేశారు. మోదీ చేసిన ఈ ప్రసంగాన్ని విన్నవారెవరైనా ఆయన ఏ ముఖ్యమంత్రినైనా అవినీతి కేసులనుంచి కాపాడతారని అనుకోవడానికి ఎటువంటి ఆస్కారం లేదు. నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఇంచుమించు పదమూడు సంవత్సరాలు, ప్రధానమంత్రిగా ఎనిమిది సంవత్సరాలకు పైగా ఉన్నారు. అయినా ఆయన పేరుమీద ఫామ్‌హౌజ్‌లు కానీ వ్యవసాయ భూములు కానీ రియల్ ఎస్టేట్‌లు కానీ లేవు. ఆయన కుటుంబ సభ్యులూ సాదాసీదా జీవితం గడుపుతున్నారు. మోదీపై అవినీతి ఆరోపణలు ఎవరైనా చేశారంటే వారు సూర్యుడిని వేలెత్తి చూపినట్లే అని చెప్పక తప్పదు.

# మీరు బీసీ కులానికి చెందిన వారా...?

## అయితే తప్పకుండా కింది సమాచారం చదవండి




సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు చాలా అప్రజాస్వామికమైనది. ఈ తీర్పు రాజ్యాంగ మౌలికతను దెబ్బతీసే తీర్పుగా చెప్పవచ్చు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు అని చెప్తున్న ఈ పేరులోనే పెద్ద లోపం ఉన్నది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు కేవలం అధిపత్య కులాల్లో మాత్రమే ఉంటారా? ఇతర ఎస్సీ ఎస్టీ బీసీ కులాల్లో ఉండరా? అంటే ప్రభుత్వం దృష్టిలో ఆర్థికంగా వెనుక పాటు పడింది కేవలం అగ్రకులాలకు చెందిన వారేనా?. ఏ అంశాల ఆధారంగా ఆర్థికంగా వెనుకబాటు తనాన్ని నిర్ణయిస్తున్నారు...? ఆర్థికంగా వెనుకబాటు అనేది ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా ఉంటుంది. అటువంటప్పుడు ...ఒక కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని ఏవిధంగా (లాంగ్ టర్మ్ లో) ఇడబ్ల్యూఎస్‌గా నిర్ణయించి వారికి సర్టిఫికేట్ ఇస్తారు....? బీసీ క్రిమిలేయర్ విధానంలో సూచించిన కొలమానాలకు, నిర్ణయించిన కొలమానాలకు తేడా ఉంది కదా. ......మరి ఈ తారతమ్యం ఎందుకు..? ఈ వివక్ష ఎందుకు..? ఈ వెసులుబాటు కేవలం ఆధిపత్య కులాల వారికి మాత్రమే ఎందుకు ఇస్తున్నారు..? గత 30 ఏళ్లుగా ఈ కొలమానం మూలంగా( క్రీమీ లేయర్ అనే కొలమానం వలన) నష్టపోయిన బీసీల సంగతేంటి?. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ దేశంలో ఆధిపత్య కులాల జనాభా 12-20 శాతానికి మించి లేదు. ఈ 12-20 శాతం గా ఉన్న అగ్ర కులాల వారిలో 10 శాతం మంది పేదవారు గా ఉన్నారని చెప్పేందుకు ప్రభుత్వం తరపున డేటా ఏదైనా ఉన్నదా..? అటువంటి డేటా లేకుండా సుప్రీంకోర్టు ఈ తీర్పు ను ఎలా ఇవ్వగలిగింది. ఓబీసీ ల రిజర్వేషన్ల విషయం గత కొన్ని సంవత్సరాలుగాజనగణన, సోషియో ఎకనామిక్ సర్వే డేటా లేకుండా ఓబీసీ ల రిజర్వేషన్లకు సంబంధించిన తీర్పు ఇవ్వలేమని ఖరాఖండిగా చెబుతూ వచ్చిన సుప్రీంకోర్టు EWS reservation విషయం లో మాత్రం ఎటువంటి డేటా లేకుండానే ఎలా తీర్పు ఇవ్వ గలిగినది..?, అగ్ర కులాల వారి లో పేదవారి శాతం( దేశ జనాభాలో) రెండు శాతం కూడా లేదు. అటువంటప్పుడు 2 శాతం వారికి 10 శాతం రిజర్వేషన్లా....? ఇదేం న్యాయం....? అలా కాదంటే, అగ్ర కులాల మొత్తం జనాభా లెక్కలు....వారిలో..... సంవత్సరాల తరబడి పేదరికం లో మగ్గుతున్న వారి జనాభా లెక్కలు ..... తీసి. వాటికి సంబంధించిన డేటా ఇవ్వాలి కదా....? దేశంలో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న దోపిడీ కులాలకు చెందిన శక్తులే ఈ 12-20 శాతం మైన అగ్ర కులాల గా ఉన్నారు. వారు ఈ దేశ రాజకీయాలని, చట్టాలను శాసించగలుగుతున్నారు. కనీసం 2 శాతం కూడా లేని ఈ ఆధిపత్య కులాలలోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఏ విధంగా హేతుబద్ధమౌతుందో..... ఆలోచించండి. ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకుంటే ఆదిపత్య కులాలు న్యాయవ్యవస్థని ఏ విధంగా మేనేజ్ చేస్తున్నాయో అర్థమవుతుంది. ఇది చాలా సింపుల్ లాజిక్. 2 శాతం ఉన్న ఆధిపత్య కులాల పేదలకు 10 శాతం ఇచ్చినప్పుడు, దేశంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్లు కల్పించాలి..? ఇప్పుడు సదరు బీసీలకు ఉన్న ఆ 27% రిజర్వేషన్లు కూడా సక్రమంగా అమలు కావడం లేదు. అమలు చేయించండని సుప్రీంకోర్టు కు వెళ్లి తే కులాల వారి జనగణన డేటా కావాలంటారు. కేంద్ర ప్రభుత్వం కులాల వారి జనగణన చేపట్టడం కుదరదంటూంది. పైగా ఇస్తున్నటువంటి బీసీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానంలో సగం మందిని రిజర్వేషన్లకు దూరంగా పెడుతున్నారు. బీసీలకు పెట్టినటువంటి క్రిమిలేయర్ పరిమితులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో లేవు. వారు ఇడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ లు సులభంగా పొందగలరు . ఆ విధంగా వారికి విధివిధానాలు ఏర్పరచబడ్డాయి. ఈ దేశంలో ఉన్న పాలకవర్గాలు బీసీలపై ఎటువంటి మోసపూరితమైన చర్యలు చేస్తూ ఉన్నారో ఇవన్నీ గమనిస్తే అర్థమవుతుంది. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, బలంగా ఉన్న వర్గాలే ఈనాడు 10% రిజర్వేషన్లు అనుభవించడానికి తమ అగ్రకులపు జడ్జీల దగ్గర సర్టిఫికెట్ పొందాయి. భారతదేశ న్యాయ వ్యవస్థ చరిత్ర లో ఈరోజు చీకటి దినం. ఈ దేశంలో మెజారిటీ బీసీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా, 25 ఏళ్లుగా న్యాయపోరాటాన్ని 50% మించకూడదు అనే నిబంధనను ముందు పెడుతూ వచ్చారు. ఈ నిబంధన అగ్రకులాల విషయంలో సుప్రీంకోర్టుకి ఈరోజు గుర్తుకు రాలేదు. కేవలం అణగారిన వర్గాల ప్రజల విషయంలో మాత్రమే గుర్తొస్తుంది. ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ మతి లేని వారు ఆలోచించిన విధంగా ఉన్నది. భారత న్యాయవ్యవస్థలో దాగిన అగ్ర వర్ణ, ఆధిపత్య భావజాలం ఈరోజు మరోసారి బయటపడ్డది. భారతీయ సామాజిక నిర్మాణంలోనే అతిపెద్ద సమస్య ఉన్నది. విద్యలో ముందున్న వర్గాలు ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాల చేతుల్లో భారతీయ న్యాయవ్యవస్థ బందీగా ఉన్నది. కొలీజియం పేరుతో బ్రాహ్మణ వర్గ న్యాయమూర్తులని వారసత్వంగా నియమించుకుంటూ వస్తున్నారు. ప్రభుత్వాలు తమకు కావాల్సిన ప్రజావ్యతిరేక నిర్ణయాలపై స్తబ్దత నెలకొల్పడానికి, న్యాయామోదం వచ్చినట్లు ప్రజలను నమ్మించడానికి బ్రాహ్మణ వర్గాలను వాడుకుంటున్నాయి. ఇప్పటికైనా మన దేశంలో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురి చేయబడ్డ వర్గాల ప్రజలు మేల్కొనకుండా ఉన్నట్లయితే మనం ఈ సమాజంలో మరింత అణచబడ్డవారుగా తయారు కావడానికి ఈ తీర్పు ప్రాతిపదికగా నిలుస్తుంది. ఈ దేశంలో మెజారిటీ బిసి ప్రజలని మానసిక బానిసలుగా చేసుకొని రాజకీయంగా ఉపయోగించుకుంటూ రాజ్యాధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ప్రతి బీసీ ఆలోచించి ఆధిపత్య కులాల అణచివేతకు, రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉన్నది.

**ఇమ్మిడి మహేందర్**
**రీసెర్చ్ స్కాలర్, ఓయూ.**

# బి ఎస్ ఆర్ కార్యసాధకుడు

' ఒకచో నేలను పవ్వళించు నొకచో నొప్పారు బూ సెజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో నుత్కృష్ట శాల్యోదనం
బొకచో బొంత ధరించు నొక్కొక తరిన్ యోగ్యాంబరశ్రేణి
లెక్కకు రానీయడు కార్యసాధకుడు
దుఃఖంబున్ సుఖంబున్ మదిన్ '

అన్న సుభాషిత పద్యం అన్న బి ఎస్ రాములు వ్యక్తిత్వానికి అక్షరాలా వర్తిస్తుంది. అయన పేదరికం కష్టాలు - శ్రీమంతం సుఖాలు,
ఉద్యోగం నిరుద్యోగం,
అధికారం అనధికారం
అన్నీ చూసినవాడు ,

బొంబాయి మిల్లు కార్మికుల కష్టాలు, బీడీ కార్మికుల కన్నీరు తెలిసినవాడు. తనను తాను ప్రశ్నించుకోవడం, ఎదుటివారిని ప్రశ్నించడం, ప్రశ్నించేవారిని ఆ ప్రశ్నకు మీ జవాబు ఏమిటని? అడగడం తెలిసినవాడు. ఆయన జీవనయానంలోఏ దాపరికం ఉండదు. జీవితం ఒక నోటు బుక్కు నీ చరిత్ర నువ్వేరాసుకోవాలంటాడు. తన బతుకు పోరులోనితప్పొప్పులన్నీ చెప్పడమే కాదు, పెద్ద పెద్ద వాళ్ళ గుట్టు విప్పడానికి కూడా వెనుకాడడు .పదుగురికి మేలు చేయని అంతులేని అధికారం, వేలకోట్ల ధనం దేనికి అంటాడు. పి వి లోపలి మనిషయితే బి ఎస్ ఆర్ బయటి మనిషి. బి ఎస్ ఆర్ మితవాదం,
అతివాదం రెండూ చూసాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు బహుజనవాదమే చేస్తుంటాడు, బలహీన వర్గాల పక్షమే వహిస్తుంటాడు. కృష్ణుడి చక్రం - కిరీటం ,అర్జునుడి విల్లు - బాణంచేసిచ్చిందిమీరే, అంతే కాదుద్రౌపది మానాన్ని కాపాడిన అంతులేని చీర నేసింది కూడా మీరే అంటాడు.
జ్ఞానాన్ని పెంచుకునే వాళ్ళు పండితులు కావచ్చు కానీ
జ్ఞానాన్ని అందరికీ పంచేబి ఎస్ ఆర్ లాంటివాళ్ళే
గురువులనిపించుకుంటారు. అలుపెరుగక నిరంతరం కష్టపడిమేధోమథనం చేసి వారు రచించిన శతాధిక గ్రంథాల్లో కథ, నవల, సాహితీ విమర్శ, వ్యక్తిత్వ వికాసం, రాజకీయం, తాత్వికం వంటి అన్ని ఉన్నాయి. 1967 లో ప్రారంభమైన వీరి సాహితీ జీవనం 2017 లోస్వర్ణోత్సవాలు జరుపుకుంది. ఆ సందర్భంగా జరిగిన నవలల పోటీలో పాల్గొని నా రచన 'వరకవి భూమగౌడ్' తో విజేతగా నిలిచే అవకాశం నాకూ కలిగింది. 1990 లో ప్రారంభమైనవిశాల సాహిత్య అకాడమీ ప్రచురణలు ఎన్నో! ఇతరులవన్నో! మా భాయ్ సాబ్ రచన'విహారం 'దీర్ఘ కావ్యం మూడు ఎడిషన్లు దాటి సాహితీ లోకంలో వీర విహారం చేస్తూ ముందుకు పోతున్న శుభసందర్భంలో వారికివే నా శుభాకాంక్షలు.

**వేముల ప్రభాకర్**
**93986 61025**

# దర్యాప్తు సంస్థలకు భరోసా!




అవినీతిపరులు ఎంత పెద్దవారైనా, ఎంత పెద్ద పదవుల్లో ఉన్నవారైనా వారిపై చర్యలు తీసుకోవడంలో ఏ మాత్రం భయపడవద్దనీ, ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దర్యాప్తు సంస్థల అధికారులకు పిలుపు ఇచ్చారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా ఆయన ఢిల్లిలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ దర్యాప్తు సంస్థల అధికారుల పనిలో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడం కోసం కొన్ని శక్తులు దర్యాప్తు సంస్థలపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న సంగతిని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ పిలుపు ఇచ్చి ఉండవచ్చు. ఈ మధ్య కాలంలో సీబీఐ, ఆర్థిక శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) విభాగం దాడులపై బీజేపీయేతర పార్టీలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి. పార్టీల వచ్చే ఎన్నికల్లో ఈ విషయాన్ని ప్రధానాంశంగా తీసుకుని ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించాయి. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ పాటికే సమావేశాలు నిర్వహించి మోడీపై దాడికి ఇదే సరైన అస్త్రమని నిర్ణయించాయి. ప్రతిపక్షాలను ఒకే తాటిపైకి తెచ్చే అంశం ఇంతకు మించి వేరే లేదన్న నిర్ధారణకు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే అధికారంలో ఉన్నాయి. కాంగ్రెస్ బలహీనపడిన ప్రస్తుత పరిస్థితులలో ప్రాంతీయ పార్టీలతో ఘర్షణ పడితే నష్టమే తప్ప లాభం లేదని ప్రధాని గ్రహించి ఉంటారు. అంతేకా కుండా, ప్రాంతీయ పార్టీల కూటమి కనుక బలపడితే బీజేపీకి ఎదురు సవాల్ తప్పదని కూడా మోడీ భావించి ఉంటారు. తన స్వరాష్ట్రమైన గుజరాత్‌లో గతంలో మాదిరిగా ఇప్పుడు కాంగ్రెస్ కాకుండా బీజేపీకి బలమైన ప్రత్యర్థిగా ఆమ్ ఆద్మి (ఆప్)పార్టీ ని చూస్తున్నారు. ఆప్ క్షేత్ర స్థాయిలో బాగా విస్తరించింది. కాంగ్రెస్ ఇప్పటికీ గ్రూపు రాజకీయాల్లో కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోడీ గుజరాత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే తమ పార్టీ కార్యకర్తలకు కానీ, అధికారులకు ఆదేశాలూ, పిలుపు ఇస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కన్నా మోడీ హయాంలో సీబీఐ, ఈడీ దాడులు ఎక్కువ య్యాయనీ, అధికారులు మారుమూల ప్రాంతాల్లో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో సీబీఐ పెద్దనగరాల్లో కార్పొరేట్, పారిశ్రామిక దిగ్గజాల నివాసాలు, కార్యాల యాలపై మాత్రమే దాడులు, సోదాలు నిర్వహించేది. ఇప్పుడు చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు, రాష్ట్ర స్థాయి నాయకుల ఇళ్ళల్లో ఈ మాదిరి దాడులు జరుపుతోంది. దీనిపై వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. గతంలో అవినీతి ఆరోపణలకు గురి అయిన వారు రాజకీయాల్లో చురుకైన పాత్ర వహించేవారు. ఇప్పుడు జైలుకి వెళ్ళొచ్చిన వారు కూడా రాజకీయాల్లో విరివిగా పాల్గొంటున్నారు. జైలుకి వెళ్ళి వచ్చిన వారిని కీర్తించే ధోరణి ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయిందనీ, ఇది మంచి పరిణామం కాదని ప్రధానమంత్రి అన్నారు. అభివృద్ధి, పర్యావరణ సమతూక స్థితిని ఎప్పటికప్పుడు సరిచూసుకోవల్సి ఉందని ఆయన అన్నారు.

## పోడు భూములను సర్వే చేయాలని తాసిల్దార్‌కు వినతి



జన్నారం నవంబర్ 08, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో పోడు భూములను సర్వే చేసి సాగు చేయడానికి అనుమతి ఇవ్వాలని చర్లపల్లి, దేవునిగూడ ,పోడుభూమి లబ్ధిదారులు మండల తహసీల్దార్ ఇ కిషన్ కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల బీసీ కులానికి చెందిన నిరుపేదలమైన మేము సాగు చేసుకోవడానికి భూమి లేక జీవనాధారం కష్టమవుతుందని తాహశిల్దార్ ను కోరారు. ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మా పేర్లు ఉన్నాయని, పోడు భూములకు సాగు చేసిన లబ్దిదారులకు సంబంధిత సాగు భూమిని, సర్వే చేయించి మాకు సాగు చేసుకోవడానికి అనుమతించాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పోడు భూముల లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పోడు భూములు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి: ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, నవంబర్ 08 (ప్రజాపాలన ప్రతినిధి): భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ గౌరవార్ధం నూతన పార్లమెంట్ భవనానికి ఆయన పేరు పెట్టాలని ఎమ్మెల్యే డా.సంజయ్ అన్నారు. మంగళవారం జగిత్యాల లో ప్రజాసంఘాల జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆద్వర్యంలో నియోజకవర్గం మరియు జిల్లా నాయకులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి కెసిఆర్ అంబేద్కర్ పేరు ప్రకటించారని గుర్తు చేశారు. బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ పేరు నూతన పార్లమెంట్ భవనానికి పెట్టాలని ఈనెల 28, 29 న ఏర్పాటు చేసిన ఛలో డిల్లీ మహాధర్నా కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జెఎసి జిల్లా అధ్యక్షులు బొనగిరి మల్లారెడ్డి, టివైఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాజయ్య, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయతా భావాన్ని పెంపొందించడానికే జాగృతి వార పత్రిక: గజెల్లీ శ్రీదేవి మల్లేశం



బెల్లంపల్లి నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జాగృతి వార పత్రిక ప్రజల్లో జాతీయత భావాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ సేవా జ్యోతి శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి గజెల్లీ శ్రీదేవి మల్లేశం అన్నారు.మంచిర్యాల జిల్లా, తాండూరు మండలం బోయపల్లి వేణు నగర్ లోని స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ జ్యోతి శరణాలయంలో, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గజెల్లీ శ్రీదేవి మల్లేశం జాగృతి 75వ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు, గత 75 సంవత్సరాలు గా అక్షర యాత్ర చేస్తూ, జనాన్ని జాగృతం చేస్తున్న జాతీయవాద జాగృతి వార పత్రిక జైత్ర యాత్ర కొనసాగిస్తున్నదని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా గుర్తించి, సమాజానికి ఉన్నంతలో మేలు చేయాలని, ఇలాంటి వారపత్రిక లు చదవడం వలన జాతీయ భావన పెంపొందుతుందని, మనమంతా భారతీయులం, భారతమాతను పూజిద్దాం – దేశగౌరవం నిలబెడదాం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో శరణాలయం నిర్వాహకులు శ్రీదేవి, స్వప్న, సేవాజ్యోతి విద్యార్థి సేవా ప్రముఖ్ సత్యకేశవజిత్ సగర, సేవికప్రముఖ్ నాగమణి, లక్ష్మీ, కృష్ణ, శ్యాం, శంకరం, శరణాలయంలో ఉంటున్న మానసిక వికలాంగ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జి .ఎస్. ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



రామకృష్ణాపూర్. నవంబర్ 8. ప్రజా పాలన:జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ను అక్కయ్య గుడిసెల సురేఖ రాజ్ జ్ఞాపకార్థం. మల్లంపేట గ్రామం, కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లాలో నవంబర్ 11,12,13 తేదీలలో నిర్వహించబడును. అని జి. ఎస్. ఆర్ .ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు .డాక్టర్ రాజా రమేష్ బాబు తెలిపారు. కోటపల్లి గ్రామంలో టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి ముందుగా ముఖ్య అతిథులుగా. జైపూర్ ఏ.సి.పి. గోపతి నరేందర్.ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ మల్లంపేట గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులు యువత కోరిక మేరకు వారిని ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత చదువుతోపాటు ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని ఎటువంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆటల తో పాటు జీవితంలో కూడా ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించి ముందుకు వెళ్ళాలని ఇలాంటి మారుమూల గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడం ఆనందంగా మరియు అదృష్టంగా భావిస్తున్నానని, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని వాలీబాల్ ప్లేయర్స్ అందరూ వచ్చి తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించి వాలీబాల్ టోర్నమెంట్ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకి మొదటి బహుమతి 21,116/– రూపాయలు రెండవ స్థానంలో నిలిచిన జట్టుకి 11,116/– రూపాయలు ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా జైపూర్ ఏ.సి.పి. గోపతి నరేందర్. అలాగే కోటపల్లి సి.ఐ. విద్యాసాగర్ .చెన్నూర్ సి.ఐ. ప్రవీణ్.కోటపల్లి ఎస్సై వెంకట్ . జి.ఎస్. ఆర్. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి. మల్లంపేట గ్రామ సర్పంచ్ అక్కల సుధాకర్. ఎంపీటీసీ చంద్రగిరి. శంకరయ్య .క్రీడా పోషకులు పొట్టు చిన్న రాంరెడ్డి.ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్ .మల్లంపేట గ్రామ యువత జి. ఎస్. ఆర్. ఫౌండేషన్ సభ్యులు వాలీబాల్ టోర్నమెంట్ ని నిర్వహిస్తారని వారికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్ బాబు. తో పాటు బద్రి సతీష్ .కిరణ్ కుమార్. సురేష్ బాబు .భాస్కర్, మల్లయ్య, విష్ణు, శ్రిషేలం, బానుచందర్ పాలుకొన్నరు.

## ఈనెల 13న యాదవ సమారాధన కార్యక్రమం జయప్రదం చేయండి

### జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



బోనకల్, నవంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 13న ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో యాదవ వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు, యాదవ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 13న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం ప్రచారం నిర్వహణలో భాగంగా బోనకల్ మండలం రావినూతల గ్రామం లో కరపత్రాలు పంపిణీ చేశారు. యుగాల చరిత్ర కలిగిన యాదవ కులం ప్రపంచవ్యాప్తంగా 4% ఉన్నారని, దేశవ్యాప్తంగా 22% ఉన్నారని భారతదేశంలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులం అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుంది .ఎంతోమంది రాజకీయ నాయకుల్ని పండితుల్ని మేధావుల్ని తయారు చేసింది. ఇదంతా మనందరి ఐక్యత వల్లనే సాధ్యపడిందని వక్తలు పేర్కొన్నారు. యాదవులను సంఘటితం చేయాలనే సదుద్దేశంతో కార్తిక యాదవ్ వన సమారాధన ఉత్సవాల్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ మహాసభలో జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోగుమ్మా సైదులు , బరుగు నరసింహారావు,గంగుల పుల్లయ్య,చిన్న కేసి, వెంకయ్య, పుచ్చకాయల నాగేశ్వరరావు, జానబోయిన, గోవిందు గమిడీ కోటయ్య, మంద వీరభద్రం, పుచ్చకాయల ధనయ్య, గమిడి కోటేశ్వరరావు, జోనబోయిన నాగేశ్వరరావు, గమిడి సైదులు, మారుతి శ్రీనివాసరావు, గంగుల నాగేశ్వరరావు, గంగుల పిచ్చేశ్వరరావు,గంగుల సాయి, గంగుల రాంబాబు, జొన్నలగడ్డ శ్రీను, దొడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిఖని గనిలో సేఫ్టీ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సు




బెల్లంపల్లి నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: బొగ్గు గనుల్లో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్, ఇంప్లిమెంటేషన్ మరియు పర్యవేక్షణ అనే అంశంపై అవగాహన సదస్సును మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిపై మంగళవారం కార్పొరేట్ జిఎం గురువయ్య ఆదేశాల మేరకు గని ఆవరణలో నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి రీజియన్ రక్షణ జి యం, జాన్ ఆనంద్ మాట్లాడుతూ, సేఫ్టీ మేనేజ్మెంట్ అమలు చేసే ప్లాను, పర్యవేక్షణ, మీద సలహాలు, సూచనలు, పాటించాల్సిన పద్ధతులను, క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం, చింతల శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి ఓదెలు, ఏజెంట్ కె.రాజేందర్, ఎస్ ఓ ఎం, ఎస్ ఎమ్ టీ సి ఇంచార్జి విజయ్ కుమార్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి.రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, మరియు పిట్ సెక్రెటరీలు దాసరి శ్రీనివాస్, దాసరి తిరుపతి గౌడ్, గని అధికారులు, సూపర్ వైజర్లు మరియు టెక్నీషియన్లు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ముమ్మరంగా సాధారణ కాన్పులు



మధిర రూరల్ నవంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి) మండలంలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముమ్మరంగా సాధారణ కాన్పులు చేస్తున్నట్లు దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవం జరిగిన వారికి ప్రభుత్వ అందించే కేసీఆర్ కిట్ ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశాల మేరకు దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవంబర్ మొదటి వారంలో రెండు సాధారణ ప్రవసాలు చేయటం జరిగింది అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ సాధ్యమైనంత వరకు ప్రభుత్వ హాస్పిటల్లో సాధారణ కాన్పులు జరిగించాలని లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం మదుపల్లి గ్రామానికి చెందిన నల్లపు వినీల, ఇల్లూరు గ్రామానికి పెసర మెల్లి రబ్బోని లకు సాధారణ కానుకలు చేయటం జరిగిందన్నారు. కాన్పు అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ముమ్మరంగా కాన్పులు చేయటం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులు డాక్టర్ శశిధర్ పర్యవేక్షణలో స్టాప్ నర్సులు అనూష రజిని సృజన సాధారణ కాన్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నెలకు పది కాన్పులు అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణరాలు గోలి రమాదేవి సూపర్వైజర్ కౌసల్య ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు వాహనం ద్వారా అభివృద్ధి చెందాలి.:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: దళితులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, కేసీఆర్ తీసుకువచ్చిన దళిత బంధు పథకాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కాసిపేట మండల కేంద్రానికి చెందిన రవికి, దళిత బంధు ద్వారా వచ్చిన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం, దళితుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పథకమని, ఈ పథకం ద్వారా వచ్చిన వాహనాలు, షాపులు, ఇతరత్రా పరిశ్రమలు స్థాపించిన వారు వాటిని సద్వినియోగం చేసుకొని బాగుపడాలని, ముందు తరాలకు వీటి ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రయ్య , వైస్ ఎంపీపీ విక్రమ్ , ఎంపీటీసీలు లక్ష్మీ , రాంచందర్ , ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస పార్టీ నాయకులు సత్తయ్య , తిరుపతి రెడ్డి, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘంపై నిరాధారణమైన ఆరోపణ చేస్తే సహించేది లేదు



జన్నారం, నవంబర్ 08, ప్రజాపాలన: విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘంపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలికోజి నరసింహ చారి స్పష్టం చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల గంగాధర్ తో పాటు కొందరు వ్యక్తులు గుర్తింపు కార్డుల కోసం సంఘం డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేయడంలో ఎలాంటి నిజం లేదని, విశ్వబ్రాహ్మణ సోదరులందరికీ గుర్తింపు కార్డులు ,బీమా, లేబర్ కార్డులు ఇవ్వడానికి సొంత ఖర్చులతో జిల్లా నాయకత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘంపై ఆయన చేసిన ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని, అంతేకాకుండా ఐక్య సంఘం నుండి ఆయనను రెండు సంవత్సరాల క్రితమే తొలగించడం జరిగిందని, ఐక్య సంఘం కు గంగాధర్ కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో 69 జీవోను రద్దు చేసి 55 జీవోను అమల్లో ఉంచాలని, రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు, ఆర్డీవోలకు, ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నర్సింగోజు బాపు చారి, జిల్లా ఉపాధ్యక్షుడు కడార్ల నర్సయ్య చారి, రేవెళ్ల తిరుపతి, దోనోజు శ్రీనివాస్, బావాండ్లపెల్లి శ్రీనివాస్, కొత్త జయాకర్, తదితరులు పాల్గొన్నారు.

సంఘంతో నాకు ఎలాంటి సంబంధం లేదు

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘంతో నాకు ఎలాంటి సంబంధం లేదని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎక్కడ కూడా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పేరు చెప్పలేదని, ఆ సంఘం పైన ఎలాంటి ఆరోపణలు చేయలేదని అన్నారు. నాపైనే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, వారికి త్వరలోనే సమాధానం చెబుతానని అన్నారు.

## కార్తీక మాసం దీప కాంతులు జీవితాల్లో వెలుగులు నింపాలి

### 31వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్



వికారాబాద్ బ్యూరో 8 నవంబర్ ప్రజాపాలన : పవిత్రమైన కార్తీక మాసంలో వెలిగించిన దీపకాంతులు ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని 31వ వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్ ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో మాలె గాయత్రీ లక్ష్మణ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజాకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం దీపాలను వెలిగించారు. మాలె గాయత్రీ లక్ష్మణ్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గత ఆరు సంవత్సరముల నుండి కొనసాగించడం విశేషం. భక్తుల కొంగుబంగారంగా వెలసిన శ్రీ అనంతపద్మనాభ స్వామిని కొల్చిన వారికి కొండంత అండగా ఉంటాడు. భక్తి ప్రపత్తులతో స్వామివారిని వేడుకుంటే కోరిన కోరికలను తీర్చే మార్గ నిర్దేశకుడు అనంత పద్మనాభుడు. ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్



జన్నారం, నవంబర్ 08, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండల పొన్కల్ గ్రామానికి చెందిన తెలంగాణ సీనియర్ నాయకుడు సుల్వ జనార్ధన్ ను మండల ప్రధాన కార్యదర్శిగా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ నియమాకపత్రం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జనార్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే కు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేశానని, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయనకు ఎమ్మెల్యే సూచించన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిని పలువురు టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, అభినందించారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


## అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 283లో వేసిన గుడిసె వాసులను సందర్శించి మద్దతు తెలియజేసిన ఎమ్మెల్సీ, అలుగుబెల్లి నర్సిరెడ్డి





ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 8ప్రజాపాలన ప్రతినిధి:మంగళవారం రోజున అబ్దుల్లాపూర్ మెట్టుల వేసిన గుడిసెలను సందర్శించి వేసుకున్న గుడిసెలను పరిశీలించి గుడిసె తిరిగి గుడిసెలను బందోబస్తు వేసుకోవాలని సూచన చేస్తూ అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఆ సభలో మాట్లాడుతు, మీ గుడిసెల విషయంలో మీకు 60 గజాల స్థలం వచ్చేంతవరకు మీకు మద్దతుగా ఉంటానని అదేవిధంగా శాసనమండలిలో మాట్లాడుతానని ముఖ్యమంత్రి గారికి 60 గజాల స్థలం ఇవ్వాలని, ఇల్లు కట్టుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని మీ తరఫున నేను పోరాటం చేస్తానని అన్నారు. నిరుపేదలు 60 గజాల స్థలం కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే, రెవిన్యూ అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లు కేసులు పెట్టడం సరి అయింది కాదని ఇది చట్ట వ్యతిరేకమైందని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రజా ప్రతినిధులు భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారి దగ్గరికి మాత్రం పోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మండలంలో చాలా ప్రభుత్వ భూములు ఉన్నాయని, జాతీయ హైవే మీద ఉంది కాబట్టి భూములు రేట్లు పెరిగిపోవడంతో పేదవాడు 60 గజాలు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు, ఈ స్థలంలో గతంలో ఇందిరమ్మ ఇండ్ల కింద లేఔట్ చేసే పట్టా సర్టిఫికెట్లు కూడా తయారుచేసి ప్రజలకు ఇయ్యలేదు కాబట్టి ఇప్పటికైనా ఇట్టి స్థలాన్ని పేద ప్రజలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఏ ,భాస్కర్ రెడ్డి , సిపిఎం మండల కమిటీ సభ్యులు గుండె శివ కుమార్, సిపిఎం నాయకులు కనకయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి, ఇరుగు బిక్షపతి, గుండె, సర్వయ్య, ప్రణయ్, మంగళపల్లి కిరణ్, మంగళపల్లి యాదయ్య, మందుల అనిత, ఓరుగంటి భాగ్యలక్ష్మి, విమల, రమాదేవి, పారిజాత, సౌజన్య, జీవిత, వందలాది మహిళలు జాతి హైవే దగ్గర నుండి గుడిసెల వరకు ఎమ్మెల్సీ గారితో స్వాగతం పలుకుతూ రాలిగా బయలుదేరడం జరిగింది.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎవరికి దక్కునో..?



మధిర నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరికి దక్కేనో?చైర్మన్ పదవి కోసం రేస్ లోకి వచ్చిన మరి కొంతమందిజడ్పీ చైర్మన్ కమల్ రాజు ఆశీస్సులు ఎవరికి?మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పొందేందుకు పలువురి బీసీ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ సామాజిక వర్గానికి రిజర్వు చేయబడింది. ఈసారి మధిర మార్కెట్ కమిటీ బోనకల్ మండలానికి కేటాయిస్తారని, గతంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అన్ని వర్గాల ప్రజలు నాయకులకు కలుపుకుని నాయకుడిని . నియోజకవర్గంలో బీసీల్లో అత్యధిక ఓట్లు కలిగిన సామాజిక వర్గానికి ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని ఆలోచనలో మంత్రి అజయ్ కుమార్ కమల్ రాజు ఉ న్నట్లు తెలిసింది. దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ఇటీకాల ఎర్రుపాలెం మండలం మధిర మండలం బోనకల్ మండలం నుండి నాయకులు రేసులో ఉన్నారు. కాపు సామాజిక వర్గం నుండి త్వరలో ఎన్నికల సమయం కావడంతో ఒకరికి ఇస్తే మరొకరు అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికలు అయిపోయే వరకు మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తీ చేయకుండా ఉంటేనే మంచిదని మరో సామాజిక వర్గం తమ అభిప్రాయాన్ని కమల్ రాజు దృష్టికి తీసుకెళ్లిన్నారు.బిజీగా ఉన్న జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ దీనిపై త్వరలో జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం వస్తున్న సందర్భంగా ఆ తర్వాత పరిష్కారం ఉంటుంది ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

## అయ్యప్పస్వామి సాయిబాబా దేవాలయం పరిధిలో జనావాసాల మధ్య మురికగుంటలో పెరిగిన చెట్లు



మధిర నవంబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి):మధిర మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా గుడి లడక్ బజార్ అయ్యప్ప నగర్ రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారి మాగాణి పొలాలను తలపిస్తున్నాయి. అంతేకాకుండా జనావాసాల మధ్య ఉన్న కాళీ స్థలాల్లో మురికి కుంట కంప చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా కొంతమంది మున్సిపాలిటీ అనుమతులు తీసుకొని ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. అయితే ఈ ఇండ్ల ముందు ఉన్న రోడ్లకు కనీసం మట్టి కూడా మున్సిపాలిటీ అధికారులు తోలించకపోవడంతో ఎక్కడికక్కడ గుంతలు పడి కనీసం నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇక వర్షం పడితే ఈ రోడ్లు మొత్తం బురద మయంగా మారి మాగాణి భూములను తలపిస్తున్నాయి. వేలాది రూపాయలు మున్సిపాలిటీకి అనుమతుల కోసం చెల్లించి అనుమతులు తీసుకొని ఇండ్లు నిర్మించుకుంటే ఆ ఇళ్ల ముందు రోడ్లకు కనీసం మట్టిని కూడా తోలకొండ ఉండడం శోచనీయమని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలోని ఖాళీ ప్లాట్లలో పిచ్చి చెట్లు పెరిగిపోయి విష పురుగులు సంచరిస్తున్నాయి. గతంలో కాళీ ప్లాట్ లలో చెట్లు పెరిగిన సంబంధించిన స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి మున్సిపాలిటీ స్థలాలు అనే బోర్డులు పెట్టి శుభ్రం చేయించిన మున్సిపాలిటీ అధికారులు ఈ ఏరియాలోని ఖాళీ ప్లాట్లలో పెరిగిన పిచ్చి చెట్లను గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ప్లాట్ల యజమానులు కూడా శుభ్రం చేయించేందుకు ముందుకు రాలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఖాళీ స్థలాల్లో పెరిగిన చెట్లను తొలగించుకునే విధంగా సంబంధిత స్థల యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు రోడ్లకు మరమ్మత్తులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయవంతంగా ముగిసిన భారత్ జోడో పాద యాత్ర



వికారాబాద్ బ్యూరో 08 నవంబర్ ప్రజాపాలన : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాద యాత్ర విజయవంతంగా ముగిసిందని వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు కాకి రంగరాజ్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకే భారత్ జోడో పాదయాత్ర లక్ష్యమని అన్నారు. అక్టోబర్ 23న మక్తల్ వద్ద తెలంగాణలోకి ప్రవేశించిన భారత్ జోడో పాదయాత్రకు విశేష స్పందన లభించిందని స్పష్టం చేశారు. మక్తల్ నియోజకవర్గంలోని గుడిబెలూర్ గ్రామంలో భారత్ జోడో పాదయాత్ర ప్రారంభించి జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ గ్రామం వరకు సుమారు 375 కి.మీ. పాదయాత్ర ముగిసిందన్నారు.రాహుల్ గాంధీ పాదయాత్రలో యువతీయువకుల భాగస్వామ్యం అద్వితీయమని కొనియాడారు. దేశ సమైక్యతకోసం పేదల పెన్నిధిగా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని గుర్తు చేశారు. పాదయాత్రకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లలో భాగస్వామ్యం కావడం మహదానందాన్ని పొందగలిగానని వెల్లడించారు. రాహుల్ గాంధీ ఆప్యాయతానురాగాలతో మాలో ఏదో కొత్త శక్తి ఆవహించినట్లుగా తోచిందని గుర్తు చేశారు.16 రోజులలో 4 రోజుల విరామంతో 12 రోజులపాటు 375 కి.మీ సాగిన రాహుల్ గాంధీ భారత్ జోడో పాద యాత్ర నిర్దేశించుకున్న నెరవేరిందని చెప్పారు. తెలంగాణలో పూర్తి చేసుకున్న పాదయాత్ర మహారాష్ట్రలోకి ప్రవేశించిందని వివరించారు. చివరి రోజు రాహుల్ గాంధీతో కలిసి ఫోటో దిగడం మధురానుభూతిని మిగిల్చిందన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ 500 కోట్ల ఖర్చు: ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): మునుగోడు ఉపఎన్నికలో టిఆర్ఎస్ నైతికంగా ఓడిపోయిందని డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శిం చారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ,మునుగోడులో టిఆర్ఎస్ 500 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకత్వం మొత్తాన్ని,పార్టీ శక్తిని మొత్తం దారపోస్తే కూడా కేవలం పదివేల మెజార్టీ వచ్చిందని ఎద్దేవా చేశారు.టిఆర్ఎస్ పార్టీ ఒంటరిగా గెలవలేకనే కమ్యూనిస్టులను కలుపుకున్నారన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు డబ్బు,మద్యం పంపిణీలో టిఆర్ఎస్,బిజెపి పోటీపడ్డాయని విమర్శించారు.ఎన్నికల కమీషన్ నిరోధించడంలో విఫలమైందన్నారు.టిఆర్ఎస్,బిజెపి పార్టీలు ప్రజలను ఒక సంఖ్యగా లేదా లబ్దిదారులుగా మాత్రమే చూస్తున్నారు తప్ప, ప్రజల అభివృద్ధికి కృషి చేయడం లేదన్నారు.ఈ రెండు పార్టీలు దేశాన్ని,రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల కుప్పగా మార్చాయని గుర్తుచేశారు.మరోపక్క రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ మరియు గవర్నర్ కలిసి తెలంగాణ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థులకు న్యాయం చేయడంలో ఇరువురికి చిత్తశుద్ధి లేదన్నారు.బిజెపి దేశంలో అనాగరిక,దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.మునుగోడు ఎన్నికల్లో ఒక మంచి అనుభవం,గొప్ప ఆదరణ లభించిందన్నారు.మునుగోడు అనుభవంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.బహుజన్ సమాజ్ పార్టీ పాలనలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి,అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా కల్పించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.తెలంగాణను దోచుకుంటున్న పార్టీలను ఓడించి, ప్రజలకు దోపిడి పాలన నుండి విముక్తి కల్పించి అమరుల ఆశయాలను నెరవేరెస్తామని తెలిపారు.ఈ రోజు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది వడ్లకొండ.రవికుమార్ రెడ్డి పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిశాని రాంచందర్,తదితరులు పాల్గొన్నారు,

## పాలియేటివ్ క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్, 08 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా జనరల్ ఆసుపత్రి పాత బస్టాండ్ లో పాలియేటివ్ క్రిటికల్ కేర్ యూనిట్ ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంబించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందుగా గుర్తించడం ద్వారా సరైన చికిత్స చేయవచ్చు అని అన్నారు. ప్రజలు నిరంతరం ఆరోగ్యం విషయం లో అప్రమత్తం గా ఉండి జాగ్రతలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్ సొక కుండా చేసే అవకాశం ఉందన్నారు. ఆలన కార్యక్రమం ద్వారా మంచానికే పరిమిత మైన రోగులకు వాహనం తో ఇంటివద్ద కే వైద్య సేవలు అందించే సదుపాయం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీదర్, సుపరిండెంట్ రాములు, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, అర్ ఎం ఓ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు మొగిలి, భోగ ప్రవీణ్,కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు, కుసరి అనిల్, క్యాదాసు నవీన్, అల్లే గంగా సాగర్ బొడ్లా జగదీష్, కోరే గంగమల్లు, ముస్కు నారాయణ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు అరిఫ్, నాయకులు పిరోజ్, లవంగ రాజేందర్, దాసరి ప్రవీణ్, అడువాల లక్ష్మణ్, బాలుసాని శ్రీనివాస్, గంగాధర్, మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



రామకృష్ణాపూర్ , నవంబర్ 8. ప్రజాపాలన. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ బాసటగా నిలుస్తున్నారు. చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలం. రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ లో గల గంగ కాలనీ కి చెందిన సీనియర్ స్టాఫ్ కెమెరామెన్ సారయ్య. కుమార్తె ఖ్యాతి. నీట్ లో మంచి ర్యాంకు సాధించి ప్రతిమ వైద్య కళాశాలలో. ఎం. బి. బి. ఎస్. సీట్ సాధించింది. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థిని ఖ్యాతి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే బాల్క సుమన్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మరింత పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థిని ఖ్యాతిని ఆశీర్వదించారు. కష్టకాలంలో తమకి అండగా నిలిచిన ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు.ఇప్పటికే రెండు రోజుల క్రితం కోటపల్లి మండలం, అన్నారం గ్రామానికి చెందిన కోట రవీనా నీట్ లో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన రవీనా హాస్టల్ యూనివర్సిటీ ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించిన విషయం అందరికీ విధితమే.పేద విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఆర్థిక సహాయం అందించి వారిలో సేవాగుణాన్ని కలిగిన బాల్క సుమన్ను నియోజకవర్గ ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాలల అలయ్ బలయ్ కార్యక్రమానికి సన్నాహాలు: చెన్నయ్య

హైదరాబాద్ 8 నవంబర్ ప్రజాపాలన: నల్గొండ జిల్లా మాల మహానాడు కార్యాలయంలో జిల్లా మాల మహానాడు కార్యకర్తల సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు మల్ల మధుబాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెన్నయ్య జిల్లా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో నల్గొండ ఉమ్మడి జిల్లా నందు మాలల అలయ్ బలయ్ కార్యక్రమాన్ని వచ్చే నెలలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లాలోని అందరు మాలలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే అలయ్ బలయ్ తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు. మాలలకు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అన్యాయాల గురించి సంక్షేమ పథకాల గురించి మాలల పోరాటం అవసరం ఉందన్నారు. డిసెంబర్ లో జరిగే అలయ్ బలయ్ ద్వారా అన్ని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మాలల మీద జరుగుతున్న రాజకీయ వివక్షత, అత్యాచారాలు, కుల హత్యలు, అగ్రకుల దాడులను తిప్పి కొట్టాలంటే మాలలు ఐక్యమై దళితుల ఐక్యతకు వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూ రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు మాలలు అన్ని దళిత కులాలతో కలిసి ఉద్యమిస్తామని చెన్నయ్య తెలియజేశారు. కార్యకర్తల సమావేశం అనంతరం మాల మహానాడు సీనియర్ నాయకుడు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రేకుల భద్రాద్రి సతీమణి క్రీ,.శే .రేకుల అన్నమ్మకు నివాళులర్పించి రేకుల భద్రాద్రిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమల సత్యం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు లకు మల్ల లింగయ్య, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు చింతమల్ల పాండు రంగయ్య, అనుముల మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నిడమనూరు మండల అధ్యక్షులు చింతమల్ల వెంకన్న, నాగార్జునసాగర్ అధ్యక్షులు కొచ్చర్ల సాగర్ మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 8ప్రజాపాలన ప్రతినిధిరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామ పరిధిలో దక్షిణ కాశీగా వర్ధిల్లుతున్న శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికార్యక్రమంలో. ఆరుట్ల గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మంచాల ఎంపీపీ నర్మదా లచ్చి రామ్ నాయక్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, డిసిసిబి తురకయంజాల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొత్త కురు సత్తయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ , యాచారం మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు కౌన్సిలర్ టిడిపి నాయకులు వంకాయలపాటి నాగేశ్వరావు కుటుంబ సభ్యులు పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



మధిర నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు టిఆర్ఎస్ నాయకులుమధిర మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్, టీడీపీ పట్టణ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను మంగళవారం నాడ్ను టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఇటీవల వంకాయలపాటి నాగేశ్వరరావు సతీమణి మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి అనూరాధ మృతి చెందిన విషయం విదితవే కాగా మంగళవారంనాడు వంకాయలప్షాటి నాగేశ్వరరావునివాసానికి వెళ్లిన వారు అక్కడ ఏర్పాటు చేసిన అనురాధ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించి ఓదార్చారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వార్డ్ను కౌన్సిలర్ గా ప్రజలు సాయం సహకారంలో ప్రజల మనిషిగా ప్రజా నాయకుడు ప్రజాఅభిమాని రాజకీయంగా సాయం చేసే నాయకుడిగా మంచి పేరున్నన వ్యక్తిని వార్ను తెలిపారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, నాయకులు ముత్తవరపు ప్యారీ, అయిలూరి ఉమామహేశ్వర రెడ్డి, మేడికొండ కిరణ్, ఆళ్ల నాగబాబు, గద్దల రాజా, కొంగర రవి, బాహాటం శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్గొండ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి శంకుస్థాపన..



జగిత్యాల, నవంబర్, 08 ( ప్రజాపాలన ప్రతినిధి ): వెల్గొండ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి శంకుస్థాపన చేసి అనంతరం, కమలపూర్ - వెల్గొండ గ్రామ బోలి చెరువులో ఉచిత రొయ్య పిల్లలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జెడ్పీటీసీ సభ్యులు బాదినేని రాజేందర్ బత్తిని అరుణ ఎంపీపీ చిట్టీ బాబు వైస్ ఎంపిపి సుచెందర్ సర్పంచ్ తిరుపతి ఎంపీటీసీ లక్ష్మి రవీందర్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారిఉరుసు ఉత్సవ్



మధిర నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోనేటి నుంచి మూడు రోజుల పాటు..చీమల పాడు దర్గా దర్బార్ షరీఫ్ లో..సూఫీ ధృవతార..అన్నార్తుల తేజో విరాట్..నిరుపేదల అక్షయ పాత్ర..హజరత్ ఖాదర్ వలీ బాబా ప్రియ శిష్యులు..హజరత్ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి చారిత్రాత్మక తొట్ట తొలి ఉరుసు ఉత్సవ్-2022 నేటి నుంచి అనగా మంగళ, బుధ, గురు వారాల్లో మూడు రోజుల పాటు కృష్ణా జిల్లా చీమలపాడులో జరగనున్నాయి." ఈ మేరకు ఆధ్యాత్మిక చక్రవర్తి హజరత్ అతావుల్లా బాబా వారి సూఫీ వారసులు చీమల పాడు దర్గా దర్బార్ పీఠాధిపతి పీర్జదా మహమ్మద్ ఖ్వాజా మోహియుద్దీన్ షా తాజా ఖాదరీ, విజయనగరం హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా-దర్బార్ షరీఫ్ ముతవల్లి(ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షా తాజ్ ఖాదరీ సాబరీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల భారత అన్నదాన చరిత్రలో తనదైన అవకాశాన్ని సృష్టించుకుని లక్షలాది మంది మానవీయుల్లో మానవత్వపు విలువలను పెంపొందించిన ఆధ్యాత్మిక చక్రవర్తి అతావుల్లా బాబా. లక్షల మందిని తన శిష్యులుగా తీర్చిదిద్ది 'సూఫీ సూరీడు'గా చరిత్ర గాంచిన బాబా హజరత్ ఖ్వాజా మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ అవులియా ర.అ. వారు గత ఏడాది నిండు కార్తీక పౌర్ణమి రోజున ఇహ లోక మజిలీ ముగించుకుని దైవ చెంతకు శాశ్వతంగా తరలి వెళ్లినారు. ఆ మహనీయుని పరమ పావన లోక ప్రయాణం జరిగి ఏక వార్షికం పూర్తయిన శుభ సందర్భంగా నేటి నుంచి అనగా మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రథమ పావన సూఫీ సుగంధ 'ఉరుసు మహొత్సవం' ను నిర్వహిస్తున్నట్టు ఆయన వారసులు తెలిపారు. దేశ విదేశాల నుంచి, భారత దేశ నలుమూలల నుంచి, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి తరలి వచ్చే వేలాది మంది భక్తుల కోసం చీమల పాడు అతావుల్లా బాబా దర్గా దర్బార్ లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఒక సజీవ ఇతి హాసంలా ఆరున్నర దశాబ్దాల కాలం(65 ఏళ్ళు) నిర్విరామంగా, నిరంతరాయంగా కోట్లాది మంది మానవాళికి అద్భుతమైన దివ్యన్న ప్రసాదాన్ని సమకూరుస్తూ, అక్షయ పాత్రలో అమృతం లాంటి ఆహారాన్ని జీవ నదిలా ప్రవహింప చేసే పుణ్య క్షేత్రాలుగా విజయనగరం, చీమల పాడు దర్గాలను తీర్చిదిద్ది, తన గురువు ఖాదర్ వలీ లా అందరిచే 'బాబా'(తండ్రీ) అని పిలుపును అందుకున్న మహా మానవీయుడు, దైవ స్వరూపానికి ప్రతి రూపం హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారని ఆయన వారసులు వివరించారు. కాగా కేవలం అన్న సమారాధనకే బాబా వారి సేవలు పరిమితం కాలేదు. అనారోగ్యంతో బాధ పడే వారినెందరికో తన చేతి స్పర్శతో స్వస్థత కల్పించారు. నిరుపేదలకి అను నిత్యం వస్త్రాలు అందించారు. ఎందరో ప్రజా ప్రతినిధులు, పాలకులు, అధికారులు, ఉద్యోగులు, సామాజిక వేత్తలు, యువకులు అతావుల్లా బాబా వారికి శిష్యులుగా ఉంటూ ఆయన్ని ఆరాధిస్తూ, "సూఫీ మార్గం-సామాజిక సన్మార్గం" గా విశ్వసిస్తూ ఆచరించడం వెనుక గురు పరంపరను అత్యంత పవిత్రంగా నడిపించిన ఆయన అకుంఠిత దీక్ష(తపస్సు) దాగి ఉందని భక్తుల ఉవాచ. అందుకే అలుపెరుగని అన్నదాత గా, ఆధ్యాత్మిక చక్రవర్తి గా చరిత్ర గాంచిన అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, ఆయన కరుణా కిరణాలు ప్రతీ ఒక్కరిపై ప్రసురణ కావాలని ఆశిస్తూ ఈ మూడు రోజులు జరిగే ఉరుసు మహొత్సవాల్లో పాల్గోవాలని కోరుతూ వారి వారసులు, కుమారులు జాఫర్ బాబు, ఖ్వాజా బాబు, ఖలీల్ బాబు, ఖాదర్ బాబు, సోదరి బుగ్గాది ప్రేమతో ఆహ్వానిస్తున్నారు.

## ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 8ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో టిపీసీసీ రాష్ట్ర ప్రతినిధి చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిలి ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ సీనియర్ నాయకులు కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి గారు.పండాల శంకర్ గౌడ్ విచ్చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఒక రేవంత్ రెడ్డి మాత్రమేనని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపి ఒకటేనని కేవలం తమ టిఆర్ఎస్ పార్టీ విస్తరణ కోసం బిజెపితో లోపల కుదుర్చుకున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి 50 లక్షల సభ్యత్వం ఉందని,కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటినుంచే బూత్ స్థాయిలో కార్యకర్తలను పట్టిష్టం చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు అదేవిధంగా అవినీతి బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం మీద కొట్లాడే శక్తి ఇవ్వాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ఈర్లపల్లి సునీత వెంకటరెడ్డి.ఆకుల మమత ఆనంద్. నరాల విశాలసాగర్.. పంది శంకరయ్య. మోహన్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి తోపాటు నాయకులు కొంద్రు ప్రవీణ్ కుమార్.. తాళ్ల బాలశివుడు గౌడ్.. ప్రేమాకర్ రెడ్డి.. సాప్పరి రవికుమార్.. పెద్దగారి శ్రీకాంత్.. మంకాల కరుణాకర్.. పంది యాదగిరి.. నాగార్జున.చిన్న.. పోలోమోని రామకృష్ణయాదవ్..సురేందర్ గోపాల్..శ్రీశైలం, సుధాకర్, కిరణ్,నందకిషోర్.ఇమ్రాన్.సోహెల్.,సికిందర్, ప్రవీణ్, నరేష్,హరీష్, .జొన్న,. తోపాటు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం



మధిర రూరల్ నవంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలోని మంగళవారం నాడుమాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ మొండెం లలిత అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలు ప్రజలు రైతులు కలుపుకుంటూ అనేక సంక్షేమాలు ప్రజలకు అందించి మేలైన ప్రభుత్వంగా నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అని ఆమె అన్నారు అదేవిధంగా ఆరోగ్యం విషయంలో ప్రజలు ప్రైవేటు హాస్పటల్ దీటుగా ప్రభుత్వం హాస్పిటల్ లోని అన్ని రకాలు వైద్యం అందిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావూరి శివ నాగకుమారి, వైద్యులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారులి

## ప్రభుత్వ కొనుగోలు ధాన్యం కేంద్రాలు ఏర్పాటు

### మార్కెట్ కమిటి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్



చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి):చౌటుప్పల మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతు రైతులు ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ ఏ రకమునకు రూ.2060/- కామన్ రూ.2040/- లు పొందవలెనంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యంను అమ్ముకొనగలరని తెలుపుతు ధాన్యంను వారి కళ్ళాల వద్దనే ఆరబెట్టి, చెత్త చెదారం లేకుండా శుభ్రముచేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగలరని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఆర్.ఐ. కే.సుధాకర్, టి.ఆర్.యస్. నాయకులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మరియు టి.ఆర్.యస్. యువజన నాయకులు బాలకృష్ణ, మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి కే.ఉమామహేశ్వర్, సూపర్వైజర్స్ ఆర్.ఎల్లయ్య, సి.రాము, జే.యం.యస్.సి.హెచ్.బాబూరావు, హమాలీలు, చాటావాలీలు, దడవాయిలు మరియు రైతులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు: చలమల్ల కృష్ణారెడ్డి



చౌటుప్పల్, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఓటమి పాలైన ఎవరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలను కాపాడుకుంటుందని చలమల్ల కృష్ణ రెడ్డి అన్నారు, ఉప ఎన్నికల ఓటమి కారణాల గురించి మాట్లాడుతూ నాయకులతో కార్యకర్తలతో విశ్లేషిస్తూ తెలుసుకున్నారు ధన బలం అధికార బలం తో గెలిచిందన్నారు కేసీఆర్ ప్రభుత్వం, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్, మల్కాపురం నరసింహ, ఊదరి శ్యాంసుందర్, నందగిరి భీమయ్య, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఊదరి నరసింహ, ఊదరి మహేష్, ఊదరి రాజు, తదితరులు పాల్గొన్నారు,

## కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మేయర్ కార్పొరేటర్లు



మేడిపల్లి, నవంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) :కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కీసరగుట్టలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర కార్మిక%ఉ%ఉపాధి కల్పనా శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, కౌడే పోచయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి, నాయకులు జోగిరెడ్డి, ఆలయ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## నవంబర్ 12న గీతాంజలి దేవశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): నవంబర్ 12 న ఓపస్ ఆర్జెంటమ్ పేరుతో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు గీతాంజలి దేవశాల అసోసియేట్ డైరెక్టర్ మాధవీ చంద్ర.గీతాంజలి దేవశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యం తో 1997 లో ప్రారంభమైన గీతాంజలి దేవశాల గత 25 సంవత్సరాల నుండి సేవలందిస్తూ నేడు నర్సరీ నుండి పదవ తరగతి వరకు 1200 మంది విద్యార్థినీ,విద్యార్థులతో రాష్ట్రం లోనే కాక దేశవ్యాప్తంగా తమ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్నారన్నారు, ప్రతీ టీచర్ విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారని, తమ స్కూల్ నుండి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు అందుకున్న వారు ఉన్నారన్నారు.ఈ సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అంజనా మూర్తి, షాలిని తదితరులు పాల్గొన్నారు.



# అభిమానం ఉంటే అది మాత్రం చేయండి చాలంటున్న వరలక్ష్మి!



ప్రముఖ నటుడు శరత్ కుమార్ కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన వరలక్ష్మి శరత్ కుమార్ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. భారీ సినీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ.. తనదైన టాలెంట్ తో తక్కువ సమయంలోనే విలక్షణ నటిగా గుర్తింపు పొంది భారీ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు స్టార్ హీరోల సినిమాల్లో మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేస్తూనే.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది. తెలుగు తమిళ్ కన్నడ భాషల్లో వరలక్ష్మి దాదాపు పది చిత్రాల్లో భాగమైంది. ఇక ఆమె నటించిన 'యశోద' చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సమంత టైటిల్ రోల్ లో తెరకెక్కిన ఈ సినిమాకు హరి-హరీష్ ద్వయం దర్శకత్వం వహించారు. శ్రీదేవి మూవీస్ బ్యానర్పై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ఉన్ని ముకుందన్ రావు రమేశ్ మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నవంబర్ 11న ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ కన్నడ మలయాళం హిందీ భాషల్లో అట్టహాసంగా విడుదల కాబోతోంది. అయితే మయోసైటిస్ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న కారణంగా సమంత ప్రమోషన్స్ కు దూరంగా ఉంటుంది. దీంతో సమంత తర్వాత ఆమెకు సమాంతర పాత్రను పోషించిన వరలక్ష్మి శరత్ కుమార్ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యశోద పై హైప్ క్రియేట్ చేస్తుంది. ఇందులో భాగంగా వరలక్ష్మి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె సినిమాకు సంబంధించి ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకుంది.

## మరో యువ దర్శకుడికి ఛాన్స్ ఇచ్చిన న్యాచురల్ స్టార్?




ఘంటా నవీన్ బాబు అలియాస్ నాని ఇండస్ట్రీకి వచ్చి సుమారు 15 ఏళ్లు కావస్తోంది. 2008లో దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ తెరకెక్కించిన 'అష్టా చమ్మ'తో నాని వెండితెరకు పరిచమయ్యాడు. పక్కింటి కుర్రాడిలా కన్పించడంతోపాటు చాలా సహజంగా నటించడం నానికి ప్లస్ అయింది. ఈ క్రమంలో అతడికి దర్శకుల నుంచి వరుసగా ఆఫర్లు రావడంతో బిజీగా మారిపోయాడు. కెరీర్ తొలినాళ్లలో మినిమమ్ గ్యారంటీ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న నాని ఆ తర్వాత స్టార్ హీరోగా ఎదిగాడు. 'ఈగ' మూవీలో నటనకు గాను విమర్శల ప్రశంసలందుకున్నాడు. కుటుంబ కథాపరమైన చిత్రాల్లోనే నాని ఎక్కువగా నటించడంతో క్లాస్ హీరో అనే ముద్ర పడిపోయింది. మాస్ ఎంటర్టైన్మెంట్ కోసం నాని ప్రయత్నాలు చేసినప్పటికీ అవేమీ పెద్దగా వర్కౌట్ కాలేదు. ఈ క్రమంలోనే నాని తనకు అచ్చి వచ్చిన ఫ్యామిలీ.. లవ్ జోనర్ లోనే సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. నాని కెరీర్ ను పరిశీలిస్తే ఎక్కువగా కొత్త దర్శకులతో నే పని చేశాడు. ఎంతోమంది డబ్ల్యూ డైరెక్టర్ ను ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. ప్రస్తుతం నాని.. కీర్తి సురేష్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న 'దసరా' కూడా కొత్త దర్శకుడితో చేస్తున్నదే కావడం విశేషం. గతేడాది శ్యామ్ సింగరాయ్ సినిమాతో సూపర్ హిట్ కొట్టిన నాని ఈ ఏడాది 'అంటే సుందరానికి' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు.

# ట్రెండ్ సెట్టర్.. ఇప్పుడు ఫాలోవర్ అవుతున్నాడా?




కొంత మంది ట్రెండ్ సెట్ చేస్తారు.. కానీ ఫాలో అవ్వరు.. అయితే అలాంటి వాళ్లే కాలానుగుణంగా ట్రెండ్ ఫాలోవర్ గా మారడం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ వుంటుంది. ఇప్పుడు దర్శకుడు శంకర్ ని చూస్తుంటే ఇదే మాటలు గుర్తొస్తున్నాయి. కెరీర్ ప్రారంభం నుంచి ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన ఆయన ఇప్పుడు ట్రెండ్ ఫాలోవర్ గా మారిపోతుండటం ఆయన ఫ్యాన్స్ ని కలవరానికి గురిచేస్తోంది. భారతీయ విద్యా వ్యవస్థపై శంకర్ సంధించిన అస్త్రం 'జెంటిల్ మెన్' అప్పట్లో ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో.. ట్రెండ్ సెట్టర్ గా నిలిచిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాగే లంచగొండి వ్యవస్థపై శంకర్ చేసిన 'ఇండియన్' కూడా పెను సంచలనాలకు కేంద్ర బిందువుగా మారి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా నిలిచింది. కమల్ ని చూపించిన తీరు గ్రాఫిక్స్ ని టెక్నాలజీని ఉపయోగించిన విధానం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక రాజకీయ వ్యవస్థపై శంకర్ సంధించిన అస్త్రం 'ఒకే ఒక్కడు'. ఈ మూవీతో సమకాలీన రాజకీయాలపై శంకర్ తనదైన స్టైల్లో స్పందించిన సంచలనం సృష్టించారు. శంకర్ డైరెక్షన్ లో వచ్చిన 'అపరిచితుడు' ఓ సంచలనంగా నిలిచింది. 'జెంటిల్ మెన్' నుంచి 'రోబో' వరకు శంకర్ చేసిన ప్రతీ సినిమా ట్రెండ్ సెట్టర్ గా నిలిచి సంచలనం సృష్టించినవే. అయితే ఆ తరువాత నుంచే శంకర్ తన మార్కు ని కోల్పోతూ వస్తున్నారు. 'బాహుబలి'కి ముందు దేశ వ్యాప్తంగా టాప్ డైరెక్టర్ గా జేజేలందుకున్న శంకర్ ప్లేస్ ని 'బాహుబలి' తరువాత రాజమౌళి సొంతం చేసుకున్నాడు. అప్పటి నుంచి రాజమౌళి పేరు తప్ప శంకర్ పేరు వినిపించడం తగ్గిపోయింది. కారణం శంకర్ తన మార్కు సినిమాలకు భిన్నంగా అడుగులు వేస్తుండటమే. ఒక దశలో శంకర్ మళ్లీ విజృంభించిన తనదైన మార్కు సినిమాలతో రాజమౌళిని వెనక్కి నెట్టేస్తాడని తర్శకుడిగా మళ్లీ తన స్థానాన్ని దక్కించుకుంటాడని ప్రచారం జరిగింది. కానీ శంకర్ నుంచి అలాంటి ప్రయత్నాలేవీ జరగడం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్ తో ఓ భారీ పొలిటికల్ థ్రిల్లర్ ని తెరకెక్కిస్తున్నారు. ఇదే సమయంలో మధ్యలో ఆపేసిన 'ఇండియన్ 2'ని మళ్లీ పట్టాలెక్కించారు. ఈ రెండు సినిమాలు ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్నాయి. వీటి తరువాత కూడా శంకర్ తమిళ నవల వేల్పారి ఆధారంగా మూడు భాగాలుగా ఓ భారీ ట్రియాజీకి శ్రీకారం చుట్టబోతున్నారు.

# బాలీవుడ్ కు నేచురల్ స్టార్ హీరోయిన్?



టాలీవుడ్ కోలీవుడ్ లలో మంచి పేరుతెచ్చుకున్న హీరోయిన్ లు ఇప్పుడు బాలీవుడ్ బాటపడుతున్న విషయం తెలిసిందే. అక్కడ తమ అదృష్టాన్ని పరీక్షించుకని దేశ వ్యాప్తంగా క్రేజ్ ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ బాటలో నేచురల్ స్టార్ నాని హీరోయిన్ నడవబోతోంది. విభిన్నమైన సినిమాలతో హీరోయిన్ గా తమిళ తెలుగు భాషల్లో మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న హీరోయిన్ ఐశ్వర్యా రాజేష్. 'కౌసల్యా కృష్ణమూర్తి' వంటి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఐశ్వర్యా రాజేష్ ఆ తరువాత మిస్ మ్యాచ్ విజయ్ దేవరకొండతో 'వరల్డ్ ఫేమస్ లవర్' నేచురల్ స్టార్ నానితో 'టక్ జగదీష్' వంటి సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. సాయి ధరమ్ తేజ్ నటించిన 'రిపబ్లిక్'మూవీలోనూ నటించినా ఆ మూవీ ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో ఐశ్వర్యా రాజేష్ తెలుగులో చెప్పుకోదగ్గ అవకాశాల్ని సొంతం చేసుకోలేకపోయింది. అర్జున్ రాంపాల్ స్టోరీ స్క్రీన్ ప్లే అందించి నటించిన 'డాడీ' సినిమాతో బాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ప్రయత్నించింది. 2017లో విడుదలైన ఈ మూవీ ఐశ్వర్యా రాజేష్ కి పెద్దగా గుర్తింపుని తెచ్చిపెట్టలేకపోయింది. మళ్లీ ఇన్నాళ్లకు మరోసారి బాలీవుడ్ లో తన సత్తా చాటాలనే ప్రయత్నాల్లో వుంది ఐశ్వర్యా రాజేష్. ప్రస్తుతం డజనుకు పైగా సినిమాలున్నాయి. ఇందులో 'డ్రైవర్ జమున' పేరుతో రూపొందిన యాక్షన్ డ్రామా నవంబర్ 11న విడుదలకు సిద్ధమవుతోంది. ఇదిలా వుంటే మరోసారి బాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రెడీ అవుతోంది ఐశ్వర్యా రాజేష్. ఎండేమోల్ షైన్ ఇండియా నట్మెగ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా సైకలాజికల్ థ్రిల్లర్ జోనర్ లో 'మాణిక్' అనే మూవీని నిర్మిస్తున్నాయి. ఐవ్వర్యా రాజేష్ తో పాటు ఈ మూవీలో సంయుక్త షణ్ముగనాథన్ వివేక్ ప్రసన్న సాయ్ జనని స్వర కాంబ్లీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళంతో పాటు హిందీలోనూ ఈ మూవీని ద్వి భాషా చిత్రంగా నిర్మిస్తున్నారు. సామ్రాట్ చక్రవర్తి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీతో అయినా ఐశ్వర్యా రాజేష్ బాలీవుడ్ లో మరిన్ని అవకాశాల్ని దక్కించుకుంటుందేమో చూడాలి.

# రాఖీభాయ్ లో ఇప్పటికీ క్లారిటీ రాలేదా?




కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన 'కేజీఎఫ్' సిరీస్ సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభంజనాన్ని సృష్టించాయి. ఫస్ట్ చాప్టర్ ని మించి 'కేజీఎఫ్ చాప్టర్ 2' సరికొత్త చరిత్రని సృష్టించి విడుదలైన అన్ని భాషల్లోనూ రికార్డు స్థాయిలో వసూళ్ల వర్షం కురిపించి ట్రేడ్ వర్గాలనే విస్మయానికి గురిచేసింది. ఈ సినిమాతో దర్శకుడు ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా డైరెక్టర్ల జాబితాలో చేరిపోగా హీరో యష్ దేశ విదేశాల్లో భారీ క్రేజ్ ని దక్కించుకోవడమే కాకుండా రాఖీ భాయ్ గా చిన్న పిల్లల్లోనూ ఫేమస్ అయిపోయాడు. ఎక్కడ చూసినా రాఖీ రాఖీ అంటూ యష్ పేరు మారుమ్రోగుతోంది. రెండే రెండు సినిమాలతో దేశ వ్యాప్తంగా ఊహించని స్థాయిలో క్రేజ్ ని దక్కించుకున్నాడు యష్. దీంతో యష్ తదుపరి సినిమా ఏంటీ? ..'కేజీఎఫ్ 2' ఎండింగ్ లో చూపించినట్టుగా పార్ట్ 3ని చేయబోతున్నాడా? .. లేక మరో క్రేజీ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతున్నాడా అనే చర్చ సర్వత్రా మొదలైంది. 'కేజీఎఫ్ 2' విడుదలై 210 రోజులు పూర్తవుతోంది. అయినా సరే ఇప్పటికీ యష్ నుంచి తదుపరి సినిమాకు సంబంధించిన అనౌన్స్ మెంట్ రాలేదు. రావడం లేదు. 'కేజీఎఫ్ 2' తరువాత యష్ కు భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీస్ లో నటించే అవకాశాలు వస్తున్నాయని శంకర్ డైరెక్షన్ లో నటించడానికి రెడీ అవుతున్నాడని వార్తలు షికారు చేశాయి. అయితే ఆ వార్తల్లో నిజం లేదని యష్ ఇప్పటికీ తదుపరిప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని క్లారిటీ రావడంతో శంకర్ ప్రాజెక్ట్ గాసిప్ అని తేలిపోయింది. ఇక 'ముఫ్తీ' డైరెక్టర్ నర్తన్ తో యష్ తన తదుపరి సినిమా చేయబోతున్నాడంటూ వార్తలు వినిపించాయి. అవి కూడా రూమర్సే అని తేలడంతో యష్ ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఇదే సమయంలో బాలీవుడ్ కు చెందిన ఇద్దరు క్రేజీ డైరెక్టర్స్ ఓం ప్రకాష్ మెహ్రా కరణ్ జోహార్ ల నుంచి రెండు క్రేజీ ఆఫర్లు వచ్చాయని ప్రచారం మొదలైంది. ఓం ప్రకాష్ మెహ్రా మహాభారతం ఆధారంగా 'కర్ణ' మూవీని తెరపైకి తీసుకురాబోతున్నాడని అందులోని టైటిల్ పాత్ర కోసం యష్ ని చిత్ర బృందం సంప్రదించిందని వార్తలు మొదలయ్యాయి. అంతే కాకుండా కరణ్ జోహార్ అయాన్ ముఖర్జీల 'బ్రహ్మాస్త్ర 2' కోసం కూడా యష్ ని స్టార్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ ఇటీవల సంప్రదించారని యష్ తో చర్చలు జరుపుతున్నారని ప్రచారం జరిగింది.

# శంకర్ సాంగ్ కి ఏ రేంజ్ లో ఖర్చు పెడుతున్నారో..?

వెండితెర మీద ఎన్నో అద్భుతాలను సృష్టించిన డైరక్టర్ శంకర్ ప్రస్తుతం రెండు సినిమాలను ఒకేసారి సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. కమల్ హాసన్ తో ఇండియన్ 2 కొన్నాళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ సెట్స్ మీదకు వెళ్లగా మరోపక్క రాం చరణ్ తో సినిమా కూడా షూటింగ్ చేస్తున్నారు. ఇండియన్ 2 సినిమా సగానికి పైగా పూర్తి కాగా మిగతా పార్ట్ చక చకా చేస్తున్నారు. శంకర్ ప్రస్తుతం రెండు సినిమాల షూటింగ్స్ చేస్తున్నా సరే తన పూర్తి కాన్సెంట్రేషన్ మొత్తం చరణ్ సినిమా మీద పెట్టినట్టు తెలుస్తుంది. ఆర్.ఆర్.ఆర్ తో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న చరణ్ ని శంకర్ మరింత భారీగా చూపించబోతున్నారట. దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువగానే అవుతుందట. శంకర్ సినిమా అంటే బడ్జెట్ లెక్కలు ఒక రేంజ్ లో ఉంటాయి. ప్రేక్షకులను అలరించడానికి గ్రాండియర్ కోసం శంకర్ ఎక్కడ కాంప్రమైజ్ అవకుండా చేస్తాడు. ఈ క్రమంలోనే చరణ్ సినిమాలో కూడా ఒక్క సాంగ్ కోసం కంగా 15 కోట్ల దాకా ఖర్చు పెట్టిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సాంగ్ కోసం ఒక భారీ సెట్ కూడా వేశారట. న్యూజిలాండ్ లో షూట్ చేసుకునే ఈ సాంగ్ కోసం 15 కోట్ల వరకు బడ్జెట్ పెట్టేశారట. అత్యంత భారీ ఖర్చుతో తెరకెక్కించిన సాంగ్ గా చరణ్ 15వ సినిమాలోని ఈ సాంగ్ రికార్డ్ సృష్టిస్తుంది. ఈ సినిమాలో తెలుగు తమిళ భాషలకు సంబందించిన నటీనటులు కూడా భాగమవుతున్నారు. చరణ్ సరసన కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. శంకర్ తన మార్క్ సోషల్ మెసేజ్.. సోషల్ కాజ్ తో కమర్షియల్ వాల్యూస్ తో ఈ మూవీ తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. 2.0 తర్వాత శంకర్ చేస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇండియన్ బాక్సాఫీస్ మీద ఈ సినిమాతో శంకర్ తన పంజా విసరాలని చూస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తో తన విశ్వరూపం చూపించిన చరణ్ మరోసారి పాన్ ఇండియా ఆడియన్స్ ని మెప్పించాలని ఫిక్స్ అయ్యారు. ఆర్సీ 15 చరణ్ సినిమాలన్నిటిలో హయ్యెస్ట్ బడ్జెట్ తో వస్తుందని తెలుస్తుంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989